


www.tharanam.net

# తరణం
THARANAM
POSTAL REG-NUMBER CDP/035/2023-2025
RNI NO APTEL/2016/69526

**తరణం శుభమస్తు**
గురువారం సెప్టెంబర్ 19 2024
శ్రీ క్రోధి నామ సంవత్సరందక్షిణాయణం - వర్ష ఋతువుభాద్రపద మాసం - బహుళ పక్షం
తిథి:పాడ్యమి ఉ6.30
వారం:గురువారం(బృహస్పతివాసరే)
నక్షత్రం:ఉత్తరాభాద్ర దుర్ముహూర్తము:ఉ9.54 - 10.42మరల మ2.44 - 3.32అమృతకాలం:ఉ6.52 - 8.21రాహుకాలం:మ1.30 - 3.00యమగండ/కేతుకాలం:ఉ6.00 - 7.30
సర్వేజనా సుఖినో భవంతు -శుభమస్తు
వి మల్లికార్జున స్వామి

సంపుటి : 09 సంచిక : 19 వైఎస్ఆర్/కడప గురువారం 19 సెప్టెంబర్ 2024 ఎడిటర్.. నీలం ఆంజనేయ రెడ్డి పేజీలు :08 వెల: రూ. 4.00
Vol : 09 Issue : 19 YSR/KADAPA Thursday, 19 September 2024 Editor. Neelam .Anjaneya Reddy Pages:08 Rs. 4.00

# కష్టాల్లో ఉన్న ప్రతి ఒక్కరికీ అండగా నిలుస్తాం

**: మంత్రి లోకేశ్**



అమరావతి : సెప్టెంబర్ 18 (తరణం బ్యూరో)ఏపీలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు విని పరిష్కరించేందుకే ప్రజా ప్రభుత్వం ఉందని మంత్రి నారా లోకేశ్ స్పష్టం చేశారు. గత ప్రభుత్వం మాదిరిగా పరదాలు కట్టుకుని తిరగడం లేదని, కష్టాల్లో ఉన్న ప్రతి ఒక్కరికీ అండగా నిలుస్తామని భరోసా ఇచ్చారు.ఉండవల్లిలో మంత్రి నారా లోకేశ్ 32వ రోజు "ప్రజాదర్బార్" నిర్వహించారు. మంగళగిరితో పాటు రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు పెద్దఎత్తున తరలివచ్చారు. మంత్రి లోకేశ్‌ను కలిసి తాము ఎదుర్కొంటున్న సమస్యలను తెలిపారు. ఆయా సమస్యలను సంబంధిత శాఖలకు పంపి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు.మహాత్మాగాంధీ పర్యటించిన పల్నాడు జిల్లా వినుకొండ నియోజకవర్గం ఎ.ముప్పాళ్ల గ్రామానికి తాగునీటి సౌకర్యం కల్పించాలని రాపర్ల జగన్నాథం మంత్రిని కలిసి విజ్ఞప్తి చేశారు. కుంచనపల్లి, ప్రాతూరు ప్రాంత రైతులు మంత్రిని కలిశారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు పొలాలు నీటమునిగి తీవ్రంగా నష్టపోయామని, ఆయిల్ ఇంజిన్లు సైతం నీట మునిగాయని ఆవేదన వ్యక్తం చేశారు. పంట నష్టపరిహారం అందించి ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. పరిశీలించి తగిన విధంగా సాయం అందిస్తామని మంత్రి భరోసా ఇచ్చారు.

# నూతన మద్యం విధానానికి ఏపీ కేబినెట్ ఆమోదం

అమరావతి: సెప్టెంబర్ 18 (తరణం బ్యూరో)ఏపీ మంత్రివర్గ సమావేశం ముగిసింది. సీఎం చంద్రబాబు అధ్యక్షతన సుదీర్ఘంగా సాగిన ఈ భేటీలో నూతన మద్యం విధానానికి కేబినెట్ ఆమోదం తెలిపింది.నాణ్యమైన మద్యం బ్రాండ్లు అందుబాటులో ఉంచాలని నిర్ణయించింది. సగటు మద్యం ధర రూ.99 నుంచి అందుబాటులో ఉంచాలని నిర్ణయించారు. భోగాపురం విమానాశ్రయానికి అల్లూరి సీతారామరాజు విమానాశ్రయంగా నామకరణం చేస్తూ మంత్రివర్గం నిర్ణయం తీసుకుంది.వాలంటీర్ల వ్యవస్థ పునరుద్ధరణపై కేబినేట్ సమావేశంలో చర్చించారు. గతేడాది ఆగస్టులోనే వాలంటీర్ల కాలపరిమితి ముగిసిందని అధికారులు తెలిపారు. ఏడాది క్రితమే వాలంటీర్లను జగన్ తొలగించారని.. 2023లో వాలంటీర్ల పదవీకాలం ముగిసినా రెన్యువల్ చేయలేదని మంత్రులు పేర్కొన్నారు. తప్పుడు విధానాలు.. దొంగ పద్ధతుల్లోనే జగన్ పాలన సాగించారని పలువురు మంత్రులు వ్యాఖ్యానించారు. వాలంటీర్ల పునరుద్ధరణపై మరింత సమాచారం తీసుకోవాలని సీఎం చంద్రబాబు సూచించారు. గత ప్రభుత్వంలో సాక్షి పత్రిక కొనుగోళ్ల పేరిట జరిగిన అవకతవకలపై కేబినెట్‌లో చర్చ జరిగింది. రెండేళ్లలోనే సాక్షి పత్రిక కొనుగోళ్ల కోసం ప్రభుత్వ ఖజానా నుంచి రూ.205 కోట్లు ఖర్చు చేశారని మంత్రులు తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా సాక్షికి జరిపిన చెల్లింపులపై విచారణకు సీఎం ఆదేశించారు. వాలంటీర్లు, సచివాలయాలకు దిన పత్రికల కొనుగోలుకు నెలనెలా ఇచ్చే రూ.200 రద్దు చేశారు.




# అధికార నివాసాన్ని వీడనున్న కేజ్రీవాల్

## ఆయన భద్రతపై ఆప్ ఆందోళన



దిల్లీ: సెప్టెంబర్ 18. (తరణం బ్యూరో)ఆప్ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేసిన సంగతి తెలిసిందే. దీంతో ఆయన అధికార నివాసాన్ని ఖాళీ చేయనున్నారు.ఇంటితో పాటు అన్నిరకాల సౌకర్యాలను వదులుకునేందుకు సిద్ధమయ్యారని ఆప్ ఎంపీ సంజయ్‌సింగ్ (%ఖఱఅయుఎ ాఱఅస్త్రష్ట్ర%) వెల్లడించారు. దీంతో ఆయన భద్రతపై పార్టీ నేతలు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు."వారం రోజుల్లోగా కేజ్రీవాల్ అధికార నివాసాన్ని ఖాళీ చేయనున్నారు. అంతేకాకుండా.. ప్రభుత్వం కల్పించిన అన్నిరకాల వసతులను వదులుకునేందుకు ఆయన సిద్ధమయ్యారు. కొత్త ఇంటి కోసం అన్వేషణ జరుగుతోంది. కేజ్రీవాల్ ప్రజల మనిషి. ఆయన దిల్లీవాసులతో కలిసి జీవించాలని అనుకుంటున్నారు. ప్రస్తుతం ఉంటున్న నివాసం ఆయనకు సరైన భద్రత కల్పిస్తోంది. ఇప్పుడు ఆయన బయటకు రాబోతున్నారు. కేజ్రీవాల్ భద్రతపై మేమంతా ఆందోళన చెందుతున్నాం" అని సంజయ్‌సింగ్ పేర్కొన్నారు.కేంద్రంలోని మోదీ సర్కార్‌పై ఆప్ నేత విమర్శల బాణాలు ఎక్కుపెట్టారు. 'కేజ్రీవాల్ రాజీనామాపై దిల్లీ ప్రజలు ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు. ఆయన రాజీనామా చేయాల్సిన అవసరం ఏముందని ప్రశ్నిస్తున్నారు. ఆయన అవినీతిపరుడంటూ పరువు తీసేందుకు భాజపా రెండేళ్లుగా ప్రయత్నిస్తోంది. తప్పుడు ఆరోపణలతో కేజ్రీవాల్‌ను జైలుకు పంపింది" అని ఆరోపించారు. కాగా.. దిల్లీ మద్యం విధానం కేసులో మనీలాండరింగ్ ఆరోపణలపై సీఎం కేజ్రీవాల్ అరెస్టయిన విషయం తెలిసిందే. ఇటీవల తిహాడ్ జైలు నుంచి విడుదలైన ఆయన సీఎం పదవికి రాజీనామా చేస్తానని ప్రకటించారు.

# లాలూ ప్రసాద్, తేజస్వికి దిల్లీ కోర్టు సమన్లు



పట్నా: సెప్టెంబర్ 18 (తరణం బ్యూరో)మనీ లాండరింగ్ కేసులో లాలూ ప్రసాద్ యాదవ్, తేజస్వినీ యాదవ్‌కు దిల్లీ రౌస్ అవెన్యూ కోర్టు సమన్లు జారీ చేసింది. ఆర్జేడీ అధినేత లాలూప్రసాద్ యాదవ్ రైల్వే మంత్రిగా ఉన్న సమయంలో జరిగిన 'భూమికి ఉద్యోగం కుంభకోణం తో సంబంధమున్న మనీలాండరింగ్ కేసులో దిల్లీ రౌస్ అవెన్యూ కోర్టు లాలూకు సమన్లు జారీ చేసింది.ఏకే ఇన్ఫోసిస్ లిమిటెడ్‌కు డైరెక్టర్ ప్రతాప్ యాదవ్‌కు, మరికొందరికి న్యాయస్థానం సమన్లు పంపింది. అక్టోబరు 7లోపు తమ ముందు హాజరుకావాలని ఆదేశించింది.2004 నుంచి 2009 మధ్య లాలూ రైల్వే మంత్రిగా ఉన్న సమయంలో భారతీయ రైల్వేలో గ్రూప్-డి ఉద్యోగాల నియామకాల్లో అవకతవకలు జరిగినట్లు సీబీఐ అభియోగాలు నమోదు చేసింది. ఇదే వ్యవహారంపై నగదు అక్రమ చెలామణి నిరోధక చట్టం (%ూవీూా%) కింద కేసు నమోదు చేసిన ఈడీ.. గతేడాది మార్చిలో దిల్లీ, బిహార్, ముంబయిలలో మొత్తం 25 చోట్ల సోదాలు చేపట్టింది. అనంతరం లాలూ కుటుంబసభ్యులు ముగ్గురితోపాటు మరో ఇద్దరు వ్యక్తులు, రెండు సంస్థల పేర్లతో ఛార్జిషీట్‌ను దాఖలు చేసింది. లాలూ సతీమణి, బిహార్ మాజీ సీఎం రబ్రీ దేవి, కుమార్తెలు ఎంపీ మీసా భారతి, హేమా యాదవ్, లాలూ కుటుంబ సన్నిహితుడు అమిత్ కత్యాల్, రైల్వే ఉద్యోగి, లబ్ధిదారుగా ఆరోపణలు ఎదుర్కొంటున్న హృదయానంద్‌లతోపాటు ఏకే ఇన్ఫోసిస్టమ్స్, ఏబీ ఎక్స్‌పోర్ట్స్‌లపై అభియోగాలు మోపింది.

# విద్యార్థుల్లో స్కిల్ అప్‌గ్రెడేషన్ చేసేందుకు కృషి

## రేవంత్ రెడ్డి



హైదరాబాద్: సెప్టెంబర్ 18 (తరణం బ్యూరో)ప్రతి విద్యార్థికీ ఉపాధి కల్పించే విధంగా పరిశ్రమలను ప్రోత్సహిస్తున్నట్లు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. ఎంఎస్ఎంఈ నూతన పాలసీని సీఎం విడుదల చేశారు.తాము చేసే ప్రతి ప్రయత్నమూ రాష్ట్ర భవిష్యత్తు కోసమేనని స్పష్టం చేశారు. యువతకు వ్యవసాయం, పరిశ్రమల్లో పెట్టుబడి పెట్టేందుకు తగిన చేయూతనిస్తామని వెల్లడించారు. వ్యవసాయ రంగంలో యువత ఎదిగేవిధంగా ప్రోత్సహిస్తున్నామని పేర్కొన్నారు."దేశ ఆర్థిక పరిస్థితి దెబ్బతిన్నప్పుడు పీవీ నరసింహారావు కృషిని మనం జ్ఞాపకం చేసుకోవాలి. ప్రపంచంతో పోటీపడేలా పీవీ ఆర్థిక విధానాలు తీసుకొచ్చారు. విధానాల రూపకల్పనలు లేకుండా రాష్ట్రం అభివృద్ధి చెందదు. రాష్ట్రంలోని విద్యార్థుల్లో స్కిల్ అప్‌గ్రెడేషన్ చేయడానికి కృషి చేస్తున్నాం. పరిశ్రమలకు గత ప్రభుత్వం ఇచ్చిన సబ్సిడీలను చెల్లిస్తాం. కొవిడ్ వ్యాక్సిన్ తయారీలో కూడా మనం రాష్ట్రం ముందుంది. ఐటీ, ఫార్మా అభివృద్ధికి కాంగ్రెస్ ఎంతో కృషి చేసింది. రాష్ట్రంలో ప్రతి ఏడాది లక్షల మంది ఇంజినీరింగ్ విద్యార్థులు బయటకు వస్తున్నారు. ప్రతి ఒక్కరికీ ఉపాధి కల్పించేలా పరిశ్రమలను ప్రోత్సహిస్తాం. వ్యవసాయం అనేది దండగ కాదు.. పండగ అనేది మా ప్రభుత్వ నినాదం. రూ. 18వేల కోట్ల నిధులు విడుదల చేసి రైతుల రుణాలు తీర్చాము. తెలంగాణ రాష్ట్రం వడ్డించిన విస్తరాకును తలపిస్తోంది. పరిశ్రమలకు అవసరమైన భూమి, నీరు, ఆర్థిక సాయం అందిస్తాం. మూసీ నది వీక్షణకు పర్యటకులు ఇతర దేశాల నుంచి వచ్చేలా అభివృద్ధి చేస్తాం. దళితులు, గిరిజనలు, మహిళలు అభివృద్ధి చెందితేనే రాష్ట్రం బాగుపడినట్లు. ప్రభుత్వ పాఠశాలలను కూడా ఎంతో మెరుగుపరుస్తున్నాం" అని వెల్లడించారు.

# జమిలి ఎన్నికలకు కేంద్ర కేబినెట్ ఆమోదం



దిల్లీ: సెప్టెంబర్ 18. (తరణం బ్యూరో)దేశంలో జమిలి ఎన్నికలకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. దేశ వ్యాప్తంగా ఒకేసారి ఎన్నికల నిర్వహణకు సంబంధించి మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ రూపొందించిన నివేదికను మంత్రివర్గం ఆమోదించింది.వచ్చే పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో ఈ బిల్లును ప్రవేశపెట్టే అవకాశాలున్నాయి.ప్రస్తుత ఎన్డీయే సర్కారు హయాంలోనే జమిలి ఎన్నికలు అమలుచేసి చూపుతామని కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఇటీవల స్పష్టంచేశారు. గతనెల స్వాతంత్ర్య దినోత్సవం రోజున ప్రధాని మోదీ ఎర్రకోట నుంచి ప్రసంగిస్తూ జమిలి ఎన్నికల గురించి ప్రస్తావించారు. దేశవ్యాప్తంగా ఏటా ఏదోఒక రాష్ట్రంలో ఎన్నికలు జరుగుతున్నాయని, వీటి ప్రభావం దేశ పురోగతిపై పడుతోందని ఆందోళన వ్యక్తంచేశారు. దీనినుంచి బయటపడాలంటే జమిలి ఎన్నికలే పరిష్కారమని అన్నారు. ఈ దిశగా అన్ని రాష్ట్రాలు ముందుకురావాలని పిలుపునిచ్చారు. ఈ నేపథ్యంలో ఎన్డీఏ 3.0 సర్కారులోనే జమిలి ఎన్నికలు అమల్లోకి వస్తాయని రాజకీయ వర్గాలు పేర్కొంటున్నాయి.

# విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి

### -ఎ.ఐ.ఎస్.బి జిల్లా కన్వీనర్ సగిలి రాజేంద్ర ప్రసాద్.

కడప, చిన్న చౌక్, సెప్టెంబరు -18-(తరణం విలేఖరి)-జిల్లావ్యాప్తంగా ప్రభుత్వ విద్యాసంస్థలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని అల్ ఇండియా స్టూడెంట్ బ్లాక్ (ఎ.ఐ.ఎస్.బి) జిల్లా కన్వీనర్ సగిలి రాజేంద్ర ప్రసాద్ డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక ప్రభుత్వ ఐ.టి.ఐ కళాశాలలో ఎ ఐ ఎస్ బి ముఖ్యనాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగారాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ... జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో సరైన సదుపాయాలులేక, ఉపాధ్యాయుల కొరతతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని ఆయన తెలిపారు. అలాగే సంక్షేమ హాస్టల్స్ లో సైతం విద్యార్థులు అనేక సమస్యలతో సతమతమవుతున్నారని ఆయన అన్నారు. సంక్షేమ హాస్టల్ విద్యార్థులకు గత కొన్ని నెలలుగా మెస్, కాస్మోటిక్ చార్జీలు విడుదల చేయకపోవడం దారుణమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే సంక్షేమ హాస్టల్ విద్యార్థులకు పెండింగులో ఉన్న బకాయిలు విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. విభజన హామీల అమలుకు రాష్ట్ర ప్రభుత్వం చొరవ చూపాలని, జిల్లాలో ప్రభుత్వ రంగంలో ఉక్కుపరిశ్రమ ఏర్పాటు చేయాలని, ఉక్కు పరిశ్రమ నిర్మాణం పూర్తయితే జిల్లాలోని వేలాది మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని రాజేంద్ర ప్రసాద్ డిమాండ్ చేశారు. విద్యారంగ సమస్యల పరిష్కారంకోసం రాబోవు రోజుల్లో పెద్దఎత్తున పోరాటాలు నిర్మావహిస్తామని



తెలిపారు. అనంతరం అల్ ఇండియా స్టూడెంట్ బ్లాక్ (ఎ.ఐ.ఎస్.బి) నగర కమిటీని ఎన్నుకున్నారు. నూతన నగర కమిటీ: నగర అధ్యక్షులు గా అజ్మతుల్లా, నగర కార్యదర్శిగా ఫయాజ్, నగర ఉపాధ్యక్షులు గా దిలీప్, ముబారక్, మహేష్, సహాయ కార్యదర్శులుగా చరణ్, అబ్దుల్లా, ఆసీస్, నగర కమిటీ సభ్యులు గా సుబహన్ బాషా, పవన్, సుమంత్, నాని లను ఎన్నుకున్నారు.

# పది రోజులు ఉచిత కంటి వైద్య శిబిరం

### మున్సిపల్ చైర్మన్ పోలా శ్రీనివాసులరెడ్డి



రాజంపేట. సెప్టెంబర్.18 (తరణం ప్రతినిధి)శంకర్ నేత్రాలయ కంటి వైద్యశాల, పోలా వారి కాకతీయ విద్యాసంస్థలు సంయుక్తంగా రాజంపేట పట్టణం ఆర్ఎస్ రోడ్డు లోని కాకతీయ విద్యాసంస్థల నందు పది రోజులపాటు ఉచిత కంటి పొర చికిత్స శిబిరం నిర్వహించినట్లు రాజంపేట మున్సిపల్ చైర్మన్ పోలా శ్రీనివాసులురెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. కీర్తి శేషులు పోలా వెంకట్ రెడ్డి శత జయంతి సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఉచిత కంటి పొర వైద్య శిబిరాన్ని ఈనెల 20వ తేదీ శుక్రవారం ఉదయం 9 గంటలకు కాకతీయ కళాశాలలో వైద్య శిబిరాన్ని ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు. 20వ తేదీ నుంచి 26వ తేదీ వరకు ఈ వైద్య శిబిరం కొనసాగుతుందని తెలిపారు. ఈ వైద్య శిబిరంలో కంటి శుక్లాలు, పొరలు ఉన్నవారిని గుర్తించి వారికి 24వ తేదీ నుంచి 28వ తేదీలలో ఉచితంగా కంటి ఆపరేషన్లు చేయడం జరుగుతుందని అన్నారు. కావున అర్హులైన వారందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.

# రాజంపేట పాలిటెక్నిక్ కళాశాలలో జాబ్ మేళా

### జాబ్ మేళా పోస్టర్లు ఆవిష్కరించిన జిల్లా జాయింట్ కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్, సబ్ కలెక్టర్ నైదియా దేవి




రాజంపేట. సెప్టెంబర్.18 (తరణం ప్రతినిధి) ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 20 -2024 వ తేదీన శుక్రవారం ఉదయం తొమ్మిది గంటలకు రాజంపేట లోని పాలిటెక్నిక్ కళాశాలలో రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, ఎంప్లాయిమెంట్ ఎక్స్చేంజి, సీడాప్ వారి సంయుక్త ఆధ్వర్యంలో జాబ్ మేళా నిర్వహించడం జరుగుతుందని, నిరుద్యోగ యువతీ , యువకులు సద్వినియోగం చేసుకోవాలని అన్నమయ్య జిల్లా జాయింట్ కలెక్టర్ శ్రీ. ఆదర్శ్ రాజేంద్రన్, రాజంపేట సబ్ కలెక్టర్ వైకోమా నైదియాదేవి తెలియజేశారు, ఈ జాబ్ మేళాలో బహుళ జాతీయ కంపెనీలు పాల్గొనుచున్నాయని , వాటి ద్వారా నిరుద్యోగ యువతి యువకులకు ఇంటర్వ్యూలు నిర్వహించడం జరుగుతుందని తెలియజేశారు. జాబ్ మేళాలో ఐసిఐసిఐ బ్యాంక్, యాక్సిస్ బ్యాంక్, ముత్తూట్ ఫైనాన్స్, డెక్కన్, ఫ్లిప్కార్ట్, జిప్తో, టాటా క్యాపిటల్ లాంటి పది బహుళ జాతీయ కంపెనీలు పాల్గొనుచున్నాయన్నారు. ఈ జాబ్ మేళాలో హాజరు అయ్యే నిరుద్యోగ యువతీ,యువకులు విద్యార్హతలు పదవ తరగతి,ఇంటర్, ఐ.టి.ఐ, డిప్లొమా, ఎనీ డిగ్రీ , ఎనీ బి.టెక్, పి.జి, చదివిన వారు,18 సంవత్సరాల నుంచి 30 సంవత్సరాల వయసు కలిగిన అభ్యర్థులు అర్హులని,ఈ జాబ్ మేళా లో సెలెక్ట్ అయిన అభ్యర్థులకి నెలకి రూ 10 వేల నుండి 30 వేల వరకు జీతం ఉంటుందని తెలియజేశారు.ఈ ఇంటర్వ్యూలకు హాజరు అయ్యే అభ్యర్థులు ఖచ్చితంగా విద్యార్హత పత్రాలు జిరాక్స్,ఆధార్ కార్డ్,రెండు ఫోటోలతో హాజరు కావాలన్నారు. అర్హత కలిగిన నిరుద్యోగ యువతి,యువకులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మరిన్ని వివరాలకు , 9603770097, 8897776368, ఫోన్ నంబర్స్ కు సంప్రదించగలరని తెలియజేశారు.అర్హత కలిగిన అభ్యర్థులు రిజిస్టర్ చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో రాయచోటి ఆర్డీవో రంగ స్వామి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి సంస్థ జిల్లా అధికారి హరికృష్ణ పాల్గొన్నారు.

# 80 శాతం రాయితీతో రైతులకు ఉలవలు

### మదనపల్లి వ్యవసాయ అధికారి నాగ ప్రసాద్.



మదనపల్లి సెప్టెంబర్ 18, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :ప్రత్యామ్నాయ పంట పథకం ద్వారా 80 శాతం రాయితీ పైన 324 క్వింటాళ్ల ఉలవలు విత్తనం మదనపల్లి మండలానికి కేటాయించారని మదనపల్లి వ్యవసాయ అధికారి నాగ ప్రసాద్ తెలిపారు. అల్ప వర్ష పాతం వలన పంటల సాగు తక్కువుగా వున్నందున, పంట సాగు పెంచేందుకు ఈ విత్తనాలను ప్రతి రైతు సేవా కేంద్రం పరిధిలో రైతులకు అందజేయ బడునని పేర్కొన్నారు. అవసరమైన రైతులు ముందుగా తమ వివరాలతో సంబంధిత రైతు సేవా కేంద్రం నందు పేర్లు నమోదు చేసు కోవలని కోరారు. ఒక ఎకరాకు 10 కిలోల చొప్పున, 10 కిలోల బస్తా ధర రాయితీ మినహా యించి రైతు రూ.174 గా చెల్లించ వలసినదిగా నిర్ణయించ బడిందన్నారు. కావున రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# జగన్ తప్పుడు ప్రచారం ఆపాలి

### టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేవూరి వేణుగోపాల్

రాజంపేట/నందలూరు. సెప్టెంబర్. 18 (తరణం ప్రతినిధి)రాష్ట్రంలో సీబీఎస్ఈ సిలబస్ ను రద్దు చేస్తున్నట్లు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ తప్పుడు ప్రచారం ఆపాలని తెలుగుదేశం పార్టీ అనుబంధ విద్యా విభాగం టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేవూరి వేణుగోపాల్ అన్నారు. మంగళవారం నందలూరులో ఆయన ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశం ఆయన మాట్లాడుతూ జగన్ విద్యార్థి జీవితాలతో చెలగాటం ఆడుతున్నారని, ఎటువంటి వసతులు కల్పించకుండా ఉపాధ్యాయులకు కనీసం శిక్షణ కూడా ఇవ్వకుండా సీబీఎస్ఈ సిలబస్ లో ప్రవేశపెట్టి విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడడం తగదన్నారు. విద్యార్థులకు మోడల్ పరీక్షలు నిర్వహించగా దాదాపు 80% మంది విద్యార్థులు ఫెయిల్ అయ్యారని, ఉపాధ్యాయులు రాష్ట్ర విద్యాశాఖ మంత్రి లోకేష్ దృష్టికి తీసుకువచ్చారన్నారు. లోకేష్ విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని 2024 -25 సంవత్సరంలో పదో తరగతి పరీక్షలను రాష్ట్ర బోర్డు ఆధ్వర్యంలో నిర్వహించాలని గొప్ప నిర్ణయం తీసుకున్నారని అన్నారు. కేవలం విద్యార్థుల భవిష్యత్తు కోసమే ఇటువంటి నిర్ణయం తీసుకున్నారని దాన్ని సిబిఎస్ఇ సిలబస్ ను రద్దు చేస్తున్నట్లు వైకాపా దుష్ప్రచారం చేస్తుందని



అన్నారు. జగన్ ఎన్ని తప్పుడు ప్రచారాలు చేసినా కూడా రాష్ట్ర%శీ%లో విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు ఎవరు నమ్మే పరిస్థితులు లేరన్నారు. ఇప్పటికైనా ఇటువంటి తప్పుడు ప్రచారాలు ఆపాలని అన్నారు. ఈ కార్యక్రమంలో టిఎన్ఎస్ఎఫ్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు కంత్రి శివ, బీసీ గురుకుల బాలికల పాఠశాల చైర్మన్ ఈరి వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్క విద్యార్థి నులి పురుగుల మాత్ర వేసుకోవాలి



బ్రహ్మంగారి మఠం, సెప్టెంబర్ 18(తరణం విలేఖరి) : ప్రతి ఒక్క విద్యార్థి నులి పురుగులు మాత్రలు తప్పకుండా వేసుకోవాలని బ్రహ్మంగారి మఠం పీహెచ్సీలో పనిచేయుచున్న సిహెచ్ఓ సాంబశివారెడ్డి పేర్కొన్నారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హైస్కూల్ నందు నులి పురుగుల నివారణోత్సవం లో భాగంగా విద్యార్థులకు తగు సూచనలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ పుష్పరాజ్, హెల్త్ అసిస్టెంట్లు వెంకట సుబ్బయ్య, మాధవ నాయుడు, ఏ.యన్.యం. జోత్స్న, ఆశ వర్కర్లు సుశీలమ్మ, మల్లేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# ఉన్న ఊరు కన్న తల్లితో సమానం

- గ్రామాల అభివృద్ధికి యువత పెద్దపీట వేయాలి
- గ్రామాలలో పరిశుభ్రతను పెంపొందించాలి
- గ్రామాలు పరిశుభ్రంగా ఉంటే ఆరోగ్యం పెంపొందుతుంది
- స్వచ్ఛత నియమాలు ప్రతి ఒక్కరికి తెలియజేయాలి
- వ్యక్తపదార్థాల నుండి సంపదను తయారు చేసుకోవచ్చు
- చింతరాజుపల్లి హరిజనవాడ ఉపాధ్యాయులు బల్లపాల ప్రభూషణ

ఒంటిమిట్ట సెప్టెంబరు 18 తరణం విలేఖరి గ్రామాలలో పచ్చదనం, పరిశుభ్రతను పెంపొందించుకోవాలని, ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా పరిశుభ్రతను పెంపొందించడానికి యువత కృషి చేయాలని చింతరాజుపల్లి హరిజనవాడ ఉపాధ్యాయులు బల్లపాల ప్రభూషణ అన్నారు. ఆయన మంగళవారం చింతరాజు పల్లి ప్రాథమిక పాఠశాలకు ముందు ఉన్న మురికి కాలువను శుభ్రం చేసే పనులు చేపట్టారు. కాలువలో పేరుకుపోయిన చెత్తాచెదారమును తొలగించారు. గ్రామంలోని



యువకులతో సమావేశం నిర్వహించి గ్రామాల అభివృద్ధి అనే అంశంపై అవగాహన సదస్సును నిర్వహించారు. గ్రామాలు పరిశుభ్రంగా ఉండాలంటే ఇండ్లలో పేరుకుపోయిన చెత్తాచెదారాలను డస్ట్ బిన్లలో నిలువుగా చేసి గ్రామాలకు వెలుపలుగా ఏర్పాటు చేసిన డంపింగ్ యార్డులకు తరలించాలన్నారు. చెత్త పదార్థాలతో సంపదను తయారు చేసుకోవచ్చని, దానిని గ్రామాల అభివృద్ధికి ఉపయోగించుకోవచ్చని ఆయన వారికి సూచించారు. పొడి చెత్తను, తడి చెత్తను వేరువేరుగా నిలువచేసి గ్రామాల నుండి దూరంగా తొలగించాలన్నారు. ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలని ఆయన వారికి సూచించారు.

19.09_Thur-Tharanam 1-8.qxd 9/18/2024 6:37 PM Page 3



# సీనియర్ సిటిజన్స్ కు ఉచిత దంత చికిత్సలు



మదనపల్లి సెప్టెంబర్ 18, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :ఆపిల్ డెంటల్ వైద్య నిపుణులు ఎపి సీనియర్ సిటీజన్స్ వెల్ఫేర్ అసోషియేషన్ సభ్యులకు రెండు పర్యాయములు ఉచిత దంత వైద్య శిబిరాలు నిర్వహించి ఉచిత వైద్య సేవలను అందించారని రాష్ట్ర ఉపాధ్యక్షులు అన్నమయ్య జిల్లా అధ్యక్షులు ఎన్. మునిగోపాల కృష్ణ తెలిపారు. బుధవారం స్థానిక ఆపిల్ డెంటల్ హాస్పెటల్ నందు వైద్య నిపుణులు ఎన్. మునిగోపాల కృష్ణ తో పాటు పలువురుకి ఉచిత దంత చికిత్స లు అందించారు. డాక్టర్ నికిత, డాక్టర్. వెంకటేశ్, డాక్టర్ . భావనా రెడ్డి లు చక్కటి దంత వైద్య చికిత్సలందించారని వారు పేర్కొన్నారు. సీనియర్ సిటిజన్స్ కు, ఈ హెచ్ సి వున్న వారికి చక్కటి సేవలందింస్తున్నారని ముని గోపాల కృష్ణ పేర్కొన్నారు. అదే విధంగా విజయవాడలో డాక్టర్. పార్ధసారథి, మరియు డాక్టర్. భవాణి లు చక్కటి సేవలందించు చున్నారని కావున వారికి సీనియర్స్ టిజన్స్ తరపున ధన్య వాదములు తెలిపారు. ఈ సేవలను ఈ హెచ్ సి వున్న వారు, సీనియర్ సిటీజన్స్ సద్వినియోగం చేసు కోవాలని కోరారు.

# ప్రతి రైతు పొలానికి బ్రహ్మం సాగర్ నుండి నీటిని అందిస్తాం

**- ఎంపీ పుట్టా మహేష్ కుమార్ యాదవ్**

**- ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్**





బ్రహ్మంగారి మఠం, సెప్టెంబర్ 18(తరణం విలేఖరి) బ్రహ్మం సాగర్ ప్రాజెక్ట్ నుండి ప్రతి రైతు పంట పొలాలకు నీటిని అందిస్తామని ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ యాదవ్, మైదుకూరు నియోజకవర్గం శాసనసభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్ పేర్కొన్నారు. బ్రహ్మంగారి మఠం మండలాన్ని సందర్శించారు. అంతకుముందు మల్లెపల్లె క్రాస్ రోడ్ నుండి బైక్ ర్యాలీగా బయలుదేరి బ్రహ్మంగారి మఠం ఐదు రోడ్ల కూడలికి చేరుకున్నారు. బ్రహ్మంగారి మఠం మండల అధ్యక్షుడు చెన్నుపల్లె సుబ్బారెడ్డి మరియు కానాల మల్లికార్జున రెడ్డి లు గజమాలతో ఘనంగా ఎంపీ పుట్టా మహేష్ కుమార్ యాదవ్ ని, ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ ని ఘనంగా సన్మానించారు. అనంతరం కాలజ్ఞాని శ్రీ పోతులూరు వీరబ్రహ్మేంద్ర స్వామిని దర్శించుకున్నారు. వీరికి ఆలయ ఫిట్ పర్సన్ శంకర్ బాలాజీ, మేనేజర్ ఈశ్వరయ్య ఆచారి ఆలయ మర్యాదలతో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం బ్రహ్మం సాగర్ ప్రాజెక్టు నుండి ఎడమ కుడి కాలువలకు నీటిని విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో బ్రహ్మంగారి మఠం మండల టీడీపీ అధ్యక్షుడు చెన్నుపల్లె సుబ్బారెడ్డి, కానాల మల్లికార్జున రెడ్డి, యల్లటూరు సాంబశివారెడ్డి, పూజ శివ యాదవ్, ఉపాధ్యక్షులు శీలం నరసింహులు గౌడ్, చెన్నుపల్లె జయరామిరెడ్డి, శివ, నాగిపోగు గంగయ్య, యస్ఆర్ శ్రీనివాసులు రెడ్డి, ముదుమాల పోలిరెడ్డి, బోలా శ్రీను, సోమిరెడ్డి పల్లె చలపతి, బద్వేల్ నియోజకవర్గం టీడీపీ ఇన్చార్జ్ రితేష్ కుమార్ రెడ్డి, తెలుగంగ ప్రాజెక్టు అధికారులు సిఈ మల్లికార్జున రెడ్డి, యస్ఈ వెంకటరామయ్య, ఈఈ చంద్రశేఖర్ రెడ్డి, డిఈ కృష్ణారెడ్డి, ఏఈ నాగేశ్వరరావు, బ్రహ్మంగారి మఠం యస్ఐ చంద్రశేఖర్, టీడీపీ నేతలు, నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

# నియోజకవర్గంలోని సమస్యలను చంద్రబాబు దృష్టికి టిడిపి ఇన్చార్జి సుగవాసి



రాజంపేట.సెప్టెంబర్.18 (తరణం ప్రతినిధి)అమరావతిలో జరిగిన తెలుగుదేశం పార్టీ ఇన్చార్జిల సమావేశంలో సుగవాసి బాలసుబ్రమణ్యం పాల్గొన్నారనీ, అనంతరంరాజంపేట నియోజకవర్గంలో ఉన్నటువంటి సమస్యలను మంగళవారం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , మంత్రి నారా లోకేష్ దృష్టికి రాజంపేట నియోజవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి సుగవాసి బాలసుబ్రమణ్యం తీసుకెళ్లి పరిష్కరించాలని కోరినట్లు సుగవాసి వర్గీయులు గీతాంజలి విద్యాసంస్థల అధినేత ఎస్. వి. రమణ, ప్రముఖ న్యాయవాది టి. లక్ష్మీనారాయణలు మీడియాకు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాజంపేట సమస్యలను చంద్రబాబుకు చక్కగా వివరించి నందుకు బాల సుబ్రమణ్యం కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామని పేర్కొన్నారు. జనసేన ,భారతీయ జనతా పార్టీ సభ్యులం అందరం కలిసి రాజంపేట నియోజక వర్గం లో ఉన్న సమస్యలను పరిష్కరించేందుకు ప్రయత్నించాలని పిలుపునిచ్చారు

# స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో ప్రజలందరూ భాగస్వామం కావాలి

**కలెక్టర్ ఆనంద్**





నెల్లూరు సెప్టెంబర్ 18(తరణం బ్యూరో )జిల్లాలో స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ పిలుపునిచ్చారు. స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో భాగంగా స్థానిక జిల్లా పరిషత్ కార్యాలయ ప్రాంగణంలో జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ అరుణమ్మ మొక్కలు నాటారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..జిల్లాలో ఈనెల 17 నుండి అక్టోబర్ 2వ తేదీ వరకు స్వచ్ఛత హి సేవ కార్యక్రమాలునిర్వహిస్తున్నట్లు ఆయన చెప్పారు. జిల్లాలో పారిశుద్ధ్యం నిర్వహణ మరియు వ్యర్ధ పదార్థాలను డంపింగ్ యార్డ్ లకు తరలించడం తదితర కార్యక్రమాలు చేపట్టడం జరుగు తుందన్నారు. జిల్లాలో స్వచ్ఛత హి సేవ కార్యక్రమాలు నిర్వహించడానికి 10వేల ప్రాంతాలను గుర్తించడం జరిగిందన్నారు. జిల్లాలో స్వచ్ఛ కి సేవ కార్యక్రమాలు నిర్వహించడానికి గుర్తించిన 10వేల ప్రాంతాలలో పారిశుద్ధ కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు. స్వచ్ఛత హి సేవ కార్యక్రమాలపై ప్రజలకు అవగాహన కల్పించడానికి నెల్లూరు నగరంలో ప్రజలతో విద్యార్థులతో ర్యాలీ నిర్వహించడం జరిగిందన్నారు. స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో భాగంగా అక్టోబర్ 2 వరకు ప్రతిరోజు అన్ని గ్రామ పంచాయతీల్లో పారిశుద్ధ కార్యక్రమాలు చేపట్టడానికి చర్యలు తీసుకున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ మాట్లాడుతూ..స్వచ్ఛత హి సేవ కార్యక్రమాల లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు.ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు అందరూ పాల్గొని విజయవంతంగా కార్యక్రమాన్ని చేపట్టాలని ఆమె కోరారు.ఈకార్యక్రమంలో జిల్లా పరిషత్ సీఇఓ కె.కన్నమనాయుడు, డిప్యూటీవ్ సి.ఇ. ఓ చిరంజీవి, జిల్లా పంచాయతీ అధికారి సుస్మిత, డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# ఇన్సూరెన్స్ చేయించడం అదృష్టంగా భావిస్తున్నా

**పట్టు పోగుల ఆదినారాయణ**



రాజంపేట.సెప్టెంబర్.18 (తరణం ప్రతినిధి)జర్నలిస్టుల సంక్షేమం కోసం అన్నమయ్య ప్రెస్ క్లబ్ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఇన్సూరెన్స్ పాలసీలను చేయించే భాగ్యం నాకు దక్కడం నేను అదృష్టంగా భావిస్తున్నానని బిజెపి ఓబీసీ మోర్చ రాష్ట్ర అధికార ప్రతినిధి పట్టుపోగుల ఆదినారాయణ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజంపేటలో పనిచేస్తున్నటువంటి ప్రింట్, అండ్ ఎలక్ట్రానిక్ మీడియా వర్కింగ్ జర్నలిస్టులకు 15 లక్షల ఇన్సూరెన్స్ పాలసీలను ఒక్కొక్కరికి రూ 750 రూపాయలు పోస్టల్ లో చెల్లించి బీమా చేయించడం జరిగిందన్నారు. జర్నలిస్టుల పాలసీల కోసం తనవంతుగా పదివేల రూపాయలను అందజేసి పాలసీలు చేయించడం జరిగిందని వివరించారు. జర్నలిస్టులకు పోస్టల్ ద్వారా ఇన్సూరెన్స్ పాలసీల కొరకు కొంత నగదు మొత్తాన్ని అందజేసినపట్టుపోగుల ఆదినారాయణకు అన్నమయ్య ప్రెస్ క్లబ్ నూతన అధ్యక్ష కార్యవర్గ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసి, ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో అన్నమయ్య ప్రెస్ క్లబ్ సభ్యులు కొండూరు రఘురామరాజు, తుపాకుల సురేష్, శ్రీధర్, శివ, అనిల్ కుమార్, కార్తీక్, అశోక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# టిడిపి నేతలు ఏకతాటిపై ముందుకు నడవాలి

**- మంటపంపల్లి ఎంపీటీసీ సుంకేసుల భాష**



ఒంటిమిట్ట సెప్టెంబర్ 18 తరణం విలేఖరి రాజంపేట నియోజకవర్గంలోని ప్రతి టిడిపి నేత, కార్యకర్త ఏకతాటిపై నడవాలని, రాజంపేట అభివృద్ధికి ఎనలేని కృషి చేయాలని ఒంటిమిట్ట మండలానికి చెందిన మంటపం పల్లి ఎంపీటీసీ సుంకేసుల భాష అన్నారు. ఆయన బుధవారం ఒంటిమిట్టలో మాట్లాడుతూ రాజంపేట తెలుగు దేశం పార్టీ ఇంచార్జి. సుగవాసి బాలసుబ్రహ్మణ్యం మంగళవారం అదిష్టానం పిలుపు మేరకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశానుసారం సచివాలయంలో ముఖ్యమంత్రి అధ్యక్షతన హాజరు కావడం జరిగిందన్నారు.రాజంపేట అబివృద్ధి కి కావలసిన సమాచారం ఇంచార్జి సుగవాసి బాలసుబ్రహ్మణ్యం ముఖ్య మంత్రికి విశదీకరించారన్నారు. తరువాత పార్టీ కార్యకర్తలు మరియు తెలుగు దేశం పార్టీ అబివృద్ధి కోసం మీరు రాజంపేట అసెంబ్లీ నియోజకవర్గం ఇంచార్జి గా అబివృద్ధి కి తోడుగా ఉండి పార్టీ కి సేవ చేయాలని ఆదేశించారన్నారు. రాజంపేట అసెంబ్లీ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు సమన్వయంతో తెలుగు దేశం పార్టీ ఆదేశాల మేరకు ఏకతాటిపై ముందుకు నడవాలన్నారు. పేరు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కు, యువ నాయకుడు నారా లోకేష్ కు, ఇతర నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# జగదభిరాముని కళ్యాణం భక్తులకు నేత్రాభినందమయం

**- కన్నుల పండుగగా సీతారాముల పౌర్ణమి కళ్యాణం:**



ఒంటిమిట్ట సెప్టెంబర్ 18 తరణం విలేఖరి ఆంధ్ర భద్రాచలం ఏకశిలానగరం ఒంటిమిట్ట శ్రీ కోదండ రామాలయంలో బుధవారం పౌర్ణమి సందర్భంగా టిటిడి పరిరక్షణలో ఆలయ అర్చకులు సీతారామ కళ్యాణం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయాన్ని పచ్చటి మామిడి తోరణాలతో, అరటి పీలకలతో, వివిధ రకాల పుష్పాలతో కళ్యాణ వేదికను టీటీడీ నిర్వహకులు అద్భుతంగా అలంకరించారు. అనంతరం అర్చకులు శ్రీ సీతారామ ఉత్సవ మూర్తులను నూతన వస్త్రాలతో ఆభరణాలతో అలంకరించి కళ్యాణ వేదికపై ఆసీనులను గావించారు. అనంతరం అర్చకులు పాంచ రాత్ర ఆగమం ప్రకారం వైష్ణవ సంప్రదాయ పద్ధతిలో ఆలయ స్వస్తి పుణ్యా వచనము, విశ్వక్సేన ఆరాధన, కోదండ రామస్వామికి యజ్ఞోపవీత ధారణ, మధుపర్కము, స్వామి, అమ్మవార్ల వంశవృక్షాలు, కన్యాదానము, మహా సంకల్పము, చూర్ణిక ,ప్రవర, కంకణ పూజ, కళ్యాణంలోని లగ్నఘట్టం, మహా మాంగల్య పూజ తదితర పూజా కార్యక్రమాలు భక్తుల సమక్షంలో భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. కళ్యాణ ఘడియలు సమీపిస్తుండటంతో జగదభిరాముని పరమ పావనమైన కరముల మీద అర్చకులు అత్యంత భక్తి ప్రభక్తులతో కళ్యాణాన్ని వీక్షించుటకు వచ్చిన భక్తుల సాక్షిగా సీతమ్మ తల్లి మెడలో మాంగళ్యధారణ గావించారు. ఈ సన్నివేశాన్ని భక్తులందరూ నేత్రానంతపర్వంతో తిలకించి తన్మయత్వంలో మునిగిపోయారు. పలు ప్రాంతాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో ఆలయానికి తరలివచ్చి స్వామివారి కళ్యాణ ఘట్టంలో పాల్గొని వారి వారి గోత్రనామాలతో ప్రత్యేక పూజలు నిర్వహించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించి మంత్రముగ్ధులయ్యారు. ఈ సందర్భంగా ఆలయమంతా రామనామ సంకీర్తనలతో మార్మోగింది. ఆలయానికి వచ్చిన భక్తులకు కళ్యాణ అనంతరం టీటీడీ పర్యవేక్షకులు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది.

19.09_Thur-Tharanam 1-8.qxd 9/18/2024 6:37 PM Page 4



# స్వచ్ఛత పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి

## డిపిఓ ప్రభాకర్ రెడ్డి

సిద్ధవటం సెప్టెంబర్17(తరణం విలేఖరి) టక్కోలి గ్రామపంచాయతీ జిల్లా పరిషత్ హై స్కూల్ నందు బుధవారం జరిగిన స్వచ్ఛత కార్యక్రమం పై విద్యార్థినీ విద్యార్థులకు అవగాహన కల్పించారు ఈ కార్యక్రమానికి జిల్లా పంచాయతీ అధికారి ప్రభాకర్ రెడ్డి హాజరయ్యారు ఆయనకు రాజంపేట పార్లమెంట్ కార్యదర్శి నాగ ముని రెడ్డి ఘనంగా శాలువతో మర్యాదపూర్వకంగా సత్కరించారు జిల్లా పంచాయతీ అధికారి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ స్వచ్ఛత కార్యక్రమం పై విద్యార్థులకు గ్రామాలపై అవగాహన కలిగి ఉండాలని ముఖ్యంగా మన చుట్టుపక్కల ప్రదేశాలు పరిశుభ్రంగా పెట్టుకోవాలని మన గ్రామంలో పచ్చదనంతో ఉండేటట్లు సహకరించాలని పొడి చెత్త, ఎండు చెత్త వేరువేరుగా సేకరించి గ్రీన్ అంబాసిడర్ వాహనంలో ప్రతి ఒక్కరూ వేయాలని చెత్త సేకరణ సేకరించి రైతుకు లాభసాటిగా మిశ్రమ ఎరువులు పంపిణీ చేసేందుకు అవకాశం ఉంటుందని ఆయన తెలియజేశారు ముఖ్యంగా గ్రామాలలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సూచన మేరకు అక్టోబర్ 2 తేదీ వరకు స్వచ్ఛత కార్యక్రమాలు ఉంటాయని గ్రామాలు అభివృద్ధి చెందిందుకు అవగాహన కార్యక్రమాలు ప్రతిరోజు మండల పరిధిలో కార్యక్రమాలు జరుగుతాయని తెలియజేశారు విద్యార్థినీ విద్యార్థులు స్వచ్ఛత కార్యక్రమం పై మీ తల్లిదండ్రులకు అవగాహన కార్యక్రమం నేర్పించాలని తెలియజేశారు గ్రామాల్లో పచ్చదనం ఉండేందుకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని




దానివల్ల గ్రామాల్లో కాలుష్య నివారణకు ఉపయోగపడి గ్రామాలు పట్టణాలు అభివృద్ధి చెందుతాయని అన్నారు ప్రతి విద్యార్థి విద్యార్థిని శుభ్రత పాటించాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో స్కూల్ హెడ్మాస్టర్ ఉమామహేశ్వరుడు, స్వచ్ఛత ప్రోగ్రామ్ స్పెషల్ ఆఫీసర్ మానస, పంచాయతీ సెక్రటరీలు శివయ్య, సుదర్శన్ రెడ్డి తెదేపా నేతలు నాగ ముని రెడ్డి, చిన్నపురెడ్డి ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# మిడ్ డే మీల్స్ ఆకస్మిక తనిఖీ చేసిన డిపిఓ



సిద్ధవటం సెప్టెంబర్17(పత్తి శ్రీనివాసులు తరణం విలేఖరి) సిద్ధవటం మండలం టక్కోలి జిల్లా పరిషత్ హై స్కూల్లో బుధవారం మధ్యాహ్నం జిల్లా పంచాయతీ అధికారి ప్రభాకర్ రెడ్డి విద్యార్థిని విద్యార్థులకు అందిస్తున్న మిడ్ డే మిల్స్ ఆకస్మిక తనిఖీ చేశారు జిల్లా పంచాయతీ అధికారి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన భోజనం విద్యార్థులకు అందించే విధంగా అన్ని ఏర్పాటు చేసిందని నాణ్యత లోపం లేకుండా చూడాలని స్కూల్ హెడ్మాస్టర్ కు తెలియజేశారు మధ్యాహ్న భోజనం చార్ట్ ప్రకారం అందించాలని ఆయన సూచించారు ముఖ్యంగా విద్యార్థుల తల్లిదండ్రులు వారి పిల్లల పట్ల జాగ్రత్త వహించాలని ప్రతి విద్యార్థి యూనిఫామ్ ధరించాలని తెలియజేశారు మిడ్ డే మీల్స్ నాణ్యత లోపం లేకుండా చూడాలని అన్నారు

# దివ్యాంగులకు చికిత్సఅందించడం అభినందనీయం

## మానసిక దివ్యాంగుల పునరావాసం,
## చికిత్సకు పోలీస్ శాఖ సహకారం
## మనో బంధు ఫౌండేషన్ అంబులెన్సు ప్రారంభం
## జిల్లా ఎస్.పి వి.హర్షవర్ధన్ రాజు

కడప సెప్టెంబర్ 18 (తరణం క్రైమ్ రిపోర్టర్) మానసిక దివ్యాంగులను గుర్తించి వారికి వైద్య చికిత్స అందించడం ద్వారా సమాజంలో గౌరవప్రదంగా జీవించేలా మనో బంధు ఫౌండేషన్ చేస్తున్న కృషి అభినందనీయమని జిల్లా ఎస్.పి వి.హర్షవర్ధన్ రాజు పేర్కొన్నారు. బుధవారం నగరంలోని జిల్లా పోలీస్ కార్యాలయం ఆవరణలో మానసిక దివ్యాంగులను గుర్తించి పునరావాస కేంద్రానికి తరలించేందుకు వీలుగా 'మనో బంధు' స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అంబులెన్సు వాహనాన్ని జిల్లా ఎస్.పి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్.పి వి.హర్షవర్ధన్ రాజు మాట్లాడుతూ జిల్లాలో మానసిక దివ్యంగులను గుర్తించి వారికి చికిత్స అందించడంలో 'మనో బంధు ఫౌండేషన్' కు జిల్లా పోలీస్ శాఖ సహకారం ఉ ంటుందన్నారు. 'మనో బంధు ఫౌండేషన్' మేనేజింగ్ ట్రస్టీ బి.రామకృష్ణంరాజు మాట్లాడుతూ జిల్లా ఎస్.పి వి.హర్షవర్ధన్ రాజు సహకారానికి తమ సంస్థ తరపున ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. దివ్యాంగులుగా ఉంటూ రోడ్లపై అనాధలుగా తిరుగుతున్న వారిని, ఇతర ప్రాంతాల్లో ఉన్న వారిని గుర్తించి తమ సంస్థ అంబులెన్సు



లో రిమ్స్ లోని మనో వ్యాధుల చికిత్స కేంద్రంలో సంరక్షించడం జరుగుతుందన్నారు. సంపూర్ణ ఆరోగ్యవంతులుగా తిరిగి వారి కుటుంబ సభ్యుల చెంతకు చేరుస్తామన్నారు. కార్యక్రమంలో అదనపు ఎస్.పి (అడ్మిన్) కె.ప్రకాష్ బాబు అదనపు ఎస్పీ (ఏ.ఆర్) ఎస్.ఎస్.వి కృష్ణారావు, మనో బంధు రీజనల్ కో–ఆర్డినేటర్ పి. శివారెడ్డి, మీకోసం సేవా సంస్థ అధ్యక్షులు పి.విష్ణువర్ధన్, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పి.కుమారస్వామి రెడ్డి,బి.సరస్వతి పాల్గొన్నారు.

# మాజీ డిప్యూటీ సి ఎం, ఎంపీ, మేయర్,. మాజీ ఎమ్మెల్యే లను సన్మానించిన బేపారి మహమ్మద్ ఖాన్






అన్నమయ్య సెప్టెంబర్ 18 (తరుణం బ్యూరో) అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి పట్టణంలో బుదవారం జిల్లా వై సి పి నూతన కార్యాలయం ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసినటువంటి రాజంపేట పార్లమెంట్ ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి, వైఎస్ఆర్సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాజీ ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి,మేయర్ సురేష్ బాబు,మాజీ డిప్యూటీ సిఎం అంజద్ భాష లను అన్నమయ్య జిల్లా మైనారిటీ వైసీపీ అధ్యక్షుడు బేపారి మహమ్మద్ ఖాన్ యస్ యన్ కాలని లోని వైఎస్సార్ సీపీ కార్యాలయం దగ్గర శాలువాతో సన్మానించి గజమాలతో సత్కరించి ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమానికి అన్నమయ్య జిల్లా నలుమూలల నుంచి వైసీపీకి సంబంధించిన అత్తిరద మహారధులు హాజరయ్యారు.

# కాంప్లెక్స్ సమావేశాలను సద్వినియోగం చేసుకోవాలి

## ఎంఈఓ లు - జి వెంకటసుబ్బయ్య, డి ప్రభాకర్




ఒంటిమిట్ట సెప్టెంబర్ 18 తరణం విలేఖరి విద్యార్థులలో విద్యా ప్రమాణాలను పెంపొందించడంలో నూతన పోకడలు ఉపాధ్యాయులకు అందే విధంగా ప్రభుత్వము కాంప్లెక్స్ సమావేశాలను నిర్వహిస్తూ ఉన్నదని ఒంటిమిట్ట ఎంఈఓ జి వెంకటసుబ్బయ్య అన్నారు. ఒంటిమిట్ట మండల పరిధిలోని కొత్త మాధవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం జరుగుతున్న కాంప్లెక్స్ సమావేశాలను వారు తనిఖీ చేశారు. వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ బాధ్యతతో విద్యార్థులలో చతుర్విధ ప్రక్రియలు పెంపొందించే విధంగా విద్యా ప్రమాణాలను పెంపొందించాలని



ఉపాధ్యాయులను కోరారు. చిన్నతనములో ఎవరైతే విద్యార్థికి విద్యను బాగా నేర్పిస్తారో ఆ ఉపాధ్యాయుడు విద్యార్థి జీవించి ఉన్నంతకాలం గుర్తు ఉంటారని, దానిని దృష్టిలో పెట్టుకుని ప్రతి ఒక్క ఉపాధ్యాయుడు మంచి ఉపాధ్యాయునిగా ప్రజల దృష్టిలో పేరు తెచ్చుకోవాలని అన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలను ప్రతి ఒక్కరూ పాటించాలని సూచించారు. ఎంఈఓ డి ప్రభాకర్ మాట్లాడుతూ ప్రభుత్వం నిర్దేశించిన తరగతి వారి విద్యార్థి ఒక విద్యా ప్రమాణాలు ప్రతి విద్యార్థికి అందేలా చూడాలని, వర్క్ పుస్తకాలను విద్యార్థులు రాసిన తర్వాత కరెక్షన్ చేయాలని, ఏవైనా తప్పులు ఉన్నట్లయితే విద్యార్థులకు చూపించాలని తెలిపారు. పాఠశాలలో విద్యార్థి అడుగు పెట్టిన వెంటనే ఆ పాఠశాల ఉపాధ్యాయుడు నమోదు చేసే అడ్మిషన్ రిజిస్టర్ లో ఎటువంటి తప్పులు లేకుండా నమోదు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల పరిధిలోని ఉపాధ్యాయులు, ఆర్ పి లు, సీఆర్పీలు తదితరులు పాల్గొన్నారు.

# మన గ్రామాలను స్వచ్ఛత వైపు నడిపిద్దాం..

## ఎంపీపీ పెంచలమ్మ
## గ్రామ సర్పంచి సురేష్ బాబు




నెల్లూరు సెప్టెంబర్ 18(తరణం బ్యూరో )మహాత్మాగాంధీ ఆశయ సాధనలో భాగంగా మన గ్రామాలు, స్వచ్ఛ గ్రామాలు తయారుచేసేందుకు ప్రతి ఒక్కరూ స్వచ్ఛతహి సేవా కార్యక్రమంలో భాగస్వాములు కావాలని ఎంపీపీ పెంచలమ్మ, పిలుపునిచ్చారు. కలిచేడు గ్రామంలో స్వచ్ఛత హి సేవా కార్యక్రమంలో భాగం లో రెండవ రోజు సచివాలయం ఆవరణంలో ఎంపీపీ పెంచలమ్మ,గ్రామ సర్పంచి సురేష్ బాబు మొక్కలు నాటారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచి సురేష్ బాబు మాట్లాడుతూ..స్వచ్ఛత హి సేవ కార్యక్రమాల్లో భాగంగా అక్టోబరు 2వ తేదీ వరకు నిర్వహించనున్న పరిశుభ్రతా కార్యక్రమాలు, పచ్చదనం, పర్యావరణం, వ్యాసరచన పోటీలు, ఆరోగ్య శిబిరాల నిర్వహణ మొదలైన కార్యక్రమాల్లో ప్రజలందరూ పాల్గొని విజయవంతం చేయాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమం లో కార్యదర్శి జిలాని భాష,సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర అభివృద్ధి,సంక్షేమం టిడిపి తోనే సాధ్యం

## బిబిరాష్ట్ర పొలిట్ బ్యూరో సభ్యులు
## ,జిల్లా టిడిపి అధ్యక్షుడు రెడ్డప్ప గారి శ్రీనివాసరెడ్డి

కడప సెప్టెంబర్ 18 (తరణం విలేఖరి)రాష్ట్రఅభివృద్ధి , సంక్షేమం టిడిపి తోనే సాధ్యమని రాష్ట్ర పోలిట్ బ్యూరో సభ్యులు రెడ్డప్ప గారి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. బుధవారం టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో జనసేన ,బిజెపి ,టిడిపి పార్టీలు కలసి కూటమిగా ఏర్పడి వంద రోజులు అయిన సందర్భంగా టిడిపి ప్రభుత్వం అధికారంలోకి రాగానే వృద్ధులకు 3000 నుంచి 4000 వరకు ,వికలాంగులకు 3000 నుంచి 6000 వరకు పింఛన్ పెంచిన ఘనత చంద్రబాబుకి దక్కుతుందని ఆయన తెలిపారు. పేదల కడుపు నింపేందుకే అన్న క్యాంటీన్ కూడా ప్రారంభిస్తామని ,రేషన్ షాపుల్లో కంది బేడలు పామాయిల్, చక్కెర ,బియ్యంతో సహా పేద ప్రజలకు అందించేందుకు కృషి చేస్తామని ఆయన తెలిపారు .రైతులకు ల్యాండ్ యాక్ట్ ను రద్దు చేయడం జరిగింది. అమరావతి పునర్నిర్మాణం కోసం కేంద్రం 15 వేల కోట్ల రూపాయలను వడ్డీ లేని రుణంగా అందజేయడంతో అమరావతి నిర్మాణం సకాలంలో పూర్తి చేయగల నాయకుడు చంద్రబాబునని ఆయన కొనియాడారు. కేంద్ర ప్రభుత్వం సహకారంతో పోలవరం ప్రాజెక్టు పూర్తయితే కొన్ని లక్షల ఎకరాలకు త్రాగునీరు మరియు సాగునీరు అందుతుందని వివరించారు తెలుగుదేశం పార్టీ రూపొందించిన సూపర్ సిక్స్ పథకాలను ఇంటి ఇంటికి అమలు చేసే దిశకు చంద్రబాబునాయుడు వెళ్తున్నారని ఇటీవల విజయవాడలో సంభవించిన వరదల కారణంగా ప్రజలు ఇబ్బంది పడుతుంటే




సకాలంలో స్పందించి వారికోసం పగలు ,రాత్రి అనే తేడా లేకుండా శ్రమించి అనేక రకాలుగా సాయం చేయటం జరిగింది. పేదింటి సొంతింటి కల నెరవేర్చేందుకు తెలుగుదేశం పార్టీ లబ్ధిదారులకు పట్టణంలో మూడు సెంట్లు మండలాలలో మరియు పల్లె ప్రాంతాలలో రెండు సెంట్లు ఇంటి నిర్మాణానికి అనవైన స్థలాన్ని కేటాయించడం జరుగుతుందని ఆయన తెలిపారు నూతన మద్యం పాలసీ కూడా అందుబాటులోకి తెచ్చి మద్యం ధరలు తగ్గించి సామాన్య ప్రజలు అందుబాటులో ఉంచేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు.

## జిల్లాస్థాయి అథ్లెటిక్స్ లో ప్రతిభచాటినఎం. జే. పి. విద్యార్థులు ప్రిన్సిపాల్ ఎస్ విశ్వేశ్వర్




ఖానాపూర్ సెప్టెంబర్ 18(తరణం బ్యూరో )నిర్మల్ జిల్లా ఖానాపూర్ పట్టణంలోని మహాత్మ జ్యోతిబాపూలే బాలుర గురుకుల పాఠశాల విద్యార్థులు నిర్మల్ పట్టణం లో ఎస్.జి.ఎఫ్. జిల్లాస్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో వివిధ విభాగాల్లో విద్యార్థులు ప్రతిభ చాటారని ప్రిన్సిపాల్ ఎస్ విశ్వేశ్వర్ ఒక ప్రకటనలో తెలిపారు రాఘవ లాంగ్ జంప్ లో గోల్డ్ మెడల్,షాట్ పుట్ లో గోల్డ్ మెడల్, కార్తీక్ డిస్కస్ త్రో సిల్వర్ మెడల్, సంతోష్ లాంగ్ జంప్ సిల్వర్ మెడల్, ఎబినైజర్ 100మీటర్ సిల్వర్ మెడల్, ప్రణయ్ 200మీటర్స్ సిల్వర్ మెడల్ సాధించటం పట్ల పి.ఇ.టి. రమేష్ ను ఉపాధ్యాయ బృందంతొ పాటు విద్యార్థులను అభినందించారు.భవిషత్తు లో రాష్ట్రస్థాయిలో కూడా రాణించాలని ప్రిన్సిపాల్ విశ్వేశ్వర్ అన్నారు

## ప్రధాని నరేంద్ర మోడీ 74వ జన్మదిన సంధర్భంగా ప్రభుత్వ ఆసుపత్రిలోరోగులకు పండ్లు పంపిణీ..గోదావరి అంజిరెడ్డి




పఠాన్ చేరు, సెప్టెంబర్ 18 (తరణం ప్రతినిధి):సంగారెడ్డి జిల్లా బీజేపీ అధ్యక్షురాలు గోదావరి అంజి రెడ్డి ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ కి హృదయపూర్వక 74 వ జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ సంగారెడ్డి పట్టణంలో ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్ల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి తో పాటు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అంజిరెడ్డి, ఎడ్ల రమేష్, రాజేశ్వర్ దేశ్పాండే, విష్ణువర్ధన్ రెడ్డి, నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే విజయపాల్ రెడ్డి, ఉపాధ్యక్షులు వెంకట నరసింహారెడ్డి, పోచారం రాములు, ప్రతాపరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి కొలుకూరి రాజశేఖర్ రెడ్డి, డాక్టర్ రాజు గౌడ్, జిల్లా కార్యాలయ కార్యదర్శి దోమల విజయకుమార్, కౌన్సిలర్లు మందుల నాగరాజ్, కసినివాస్, పుల్లంగారి సురేందర్, మీనా గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, ప్రవీణ్ యాదవ్, సాయి, మధు, లవన్, లక్ష్మి, సుజాత, పుణ్యవతి, హనుమంత్ రెడ్డి, నర్సారెడ్డి, రాజేందర్ రెడ్డి, పాపయ్య, సదానంద చారి, శ్రీకాంత్ రెడ్డి, సుధాకర్, నరేష్, లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

## పీఎం ఆవాస్ యోజన పథకం వీడియో కాన్ఫరెన్స్ లో ప్రారంభించిన ప్రధాని మోడీ






సెప్టెంబర్ 18(తరణం బ్యూరో )పిఎం ఆవాస్ యోజన 2.0 పథకాన్ని ప్రారంభించిన ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ.దేశవ్యాప్తంగా ఇండ్లు లేని వారికి పక్కా ఇండ్లను నిర్మించేందుకు ప్రధానమంత్రి ఆవాస్ యోజన 2.0 పథకాన్ని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఒడిశా రాష్ట్రం లో ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రధాని మాట్లాడుతూ, రెండవ దశలో ఈ పథకంలో భాగంగా ఒక కోటి మందికి పక్కా ఇండ్లను నిర్మించడమే లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. 10 లక్షల కోట్లతో ఈ పథకాన్ని ప్రారంభిస్తున్నామన్నారు. ఒక్కో ఇంటి నిర్మాణానికి గాను రెండు లక్షల 30 వేల రూపాయల సహాయాన్ని అందించనున్నామని తెలిపారు.నిర్మల్ జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ ఈ కార్యక్రమంలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్నారు. అనంతరం అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను పొందేందుకు అర్హులైన ప్రతి ఒక్కరు దరఖాస్తులు చేసుకోవాలన్నారు. అనంతరం ఈ పథకము మొదటి దశ లబ్ధిదారులతో కలిసి ప్రధానమంత్రి ఆవాస్ యోజన 2.0 పోస్టర్ లను అదనపు కలెక్టర్ ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో మెప్మా పీడీ సుభాష్, లీడ్ బ్యాంకు మేనేజర్ రామ్ గోపాల్ అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీరామ్ నగర్ కాలనీ లో అగంతకుల మోసాలు, గంజాయి బ్యాచ్ కలకలం

### పోలీసు నిఘా పెంచాలని విన్నపం..కాలనీ అధ్యక్షులు శివకుమార్







శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 18 (తరణం ప్రతినిధి): శేరిలింగంపల్లి నియోజకవర్గంలోనీ శ్రీ రామ్ నగర్ కాలనీ ఎ బ్లాక్ లో అగంతకులు కాశీ క్షేత్రం నుండి వచ్చామని మాతో పూజలు చేయిస్తే మీకు దోష నివారణ తొలగిపోయి మంచి జరుగుతుంది అని నమ్మ బలికి దానికి 50,000 వేల రూపాయల ఇవ్వాలని దొంగ సాధువుల వేశంలో తిరుగుతూ అమాయకమైన వారిని బురిడీ కొట్టించే పనిలో ఉ ండగా ప్రజలు అనుమానం తో అప్రమత్తమై వారిని కాలనీ అధ్యక్షులు శివకుమార్ తో కలసి పట్టుకుని పోలీసులకి అప్పగించారు. కేసు దర్యాప్తు జరుగుతుందని, అలాగే గత రెండు నెలల క్రితం కాలనీలో హాస్టల్లో గంజాయి దొరకడంతో పోలీసులకి పట్టించడం జరిగిందని కానీ కాలనీ లో ఉండే ప్రజలు అప్రమత్తతతో ఉండాలనీ కాలనీ అధ్యక్షులు శివకుమార్ తెలిపారు. శ్రీరామ్ నగర్ కాలనీ ఏ బ్లాక్ లో అపరి చితులు చాలామంది తిరుగుతున్నారని, కాలనీ వాసులు వారి ప్రవర్తనను గమనిస్తూ ఉండాలని రాత్రి సమయంలో ఖాళీగా ఉన్న ఇండ్లలో దొంగతనాలకు చేస్తున్నారని గంజాయి బ్యాచ్ హాస్టల్ లో ఉంటూ రోడ్లపై న్యూసెన్స్ చేస్తున్నారని పోలీసులు వారి ఆగడాలను కట్టడి చేయడానికి ప్రత్యేక చొరవ తీసుకొని పెట్రోలింగ్ రాత్రి సమయంలో రావాలని నిర్మాణదారులు ఎవరు బిల్డింగులు కట్టిన ప్రజలకి అసౌకర్యం కలుగకుండా పెరుగుతున్న నివాసాలకి అనుగుణంగా పార్కింగ్ స్థలం ను వదిలిపెట్టాలని కిరాయి దారుల దగ్గర నుండి సరైన ఐడి ప్రూఫ్ తీసుకోవాలని ఫేక్ ఐడి ఇస్తున్నారని వాటిని గమనించాలని అసోసియేషన్ కమిటీ వారు తెలియజేసారు.

# సమిష్టి కృషితో సైబరాబాద్ లో ప్రశాంతంగా గణేష్ నిమజ్జనం

### సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతి



శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 18 (తరణం ప్రతినిధి):సైబరాబాద్ పరిదిలో గణేష్ నవరాత్రుల చివరిరోజు నిమజ్జనం సందర్భంగా, సైబరాబాద్ పోలీస్ కమీషనర్ అవినాష్ మోహంతి, శంషాబాద్, మాదాపూర్ జోన్‌లోని గణేష్ నిమజ్జనాలకు సంబంధించిన చెరువులను సందర్శించి అక్కడ విధులు నిర్వహిస్తున్న పోలీసు సిబ్బందికి సూచనలు చేశారు. సీపీ ముందుగా శంషాబాద్ జోన్ లోని శంషాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న కాముని చెరువు, తొండుపల్లి చెరువు వద్దను సందర్శించి, డీసీపీ బి. రాజేష్, ఇతర అధికారులతో నిమజ్జన సరళిని పరిశీలించి అధికారులకు సూచనలు చేశారు. అనంతరం సీపీ మాదాపూర్ జోన్‌లోని రాయసముద్రం చెరువు (ఆర్‌సీ పురం పోలీస్ స్టేషన్ పరిధి) గంగారం చెరువు (చందానగర్ పోలీస్ స్టేషన్ పరిధి) లను సందర్శించారు. అక్కడే ఉన్న డీసీపీ డాక్టర్ వినీత్ జీ, డబ్ల్యూ అండ్ సీ ఎస్ డబ్ల్యూ డీసీపీ స్రుజనా కర్నం, ఏడీసీపీ మాదాపూర్ జయరాం, ఇతరులుకు పలు సూచనలు చేశారు. గణేష్ నిమజ్జనం విజయవంతంగా, ప్రశాంతంగా పూర్తయ్యేందుకు సహకరించిన పోలీసు సిబ్బంది, వివిధ శాఖల అధికారులు, బాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి సభ్యులు, పౌరులు, ఇతర సంబంధిత వర్గాలకు కృతజ్ఞతలు తెలిపారు.నిమజ్జన ప్రక్రియ ఎటువంటి అపశృతి లేకుండా సజావుగా కొనసాగుతోందని, ఇది సైబరాబాద్ పోలీస్ విభాగం, జిహెచ్ఎంసి, టిఎస్-ఎస్‌పిడిసి ఎల్, ఆర్ అండ్ బి, ట్రాన్స్‌కో, రవాణా, నీటి పారుదల, అగ్నిమాపక, ఆరోగ్య శాఖలు, ఇతర సంబంధిత విభాగాల సమిష్టి కృషి ఫలితమని ఆయన పేర్కొన్నారు.గణేష్ నవరాత్రి ఉత్సవాలు ప్రశాంతంగా సాగేందుకు పోలీసులు, ఇతర సంబంధిత విభాగాలు కలిసి సమన్వయం తో చర్యలు తీసుకున్నట్లు పేర్కొన్నారు. నిమజ్జన ప్రదేశాల్లో పిల్లలు, మహిళలు వృద్ధులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. అలాగే, నిమజ్జన ప్రక్రియలో పాల్గొన్న ఉద్యోగులు, అధికారులు, వాలంటీర్లకు అనుకూల వాతావరణాన్ని కల్పించడానికి చర్యలు తీసుకున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిసిపి, ఏసీలు, సీఐ లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నిర్మల్ పట్టణం ప్రశాంతంగా గణేష్ నిమజ్జనం

### శోభాయాత్ర సందర్భంగా భారీ పోలీసు భద్రత జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల





నిర్మల్ సెప్టెంబర్ 18(తరణం బ్యూరో )గణేష్ నవరాత్రులతొ పాటు మంగళవారం మధ్యాహ్నం నుండి బుధవారం మధ్యాహ్నం వరకు సాగిన నిమజ్జనం నిర్మల్ జిల్లాకేంద్రం లొ ప్రశాంతంగా జరిగింది జిల్లా ఎస్పీ డాక్టర్ జానకి షర్మిల ఆధ్వర్యంలో భారీ బాందో బస్తు లొ సుమారు 7వందల మంది పోలీసులు పాల్గొన్నారు నిర్మల్ పట్టణం లో నిమజ్జన మార్గం లోఉన్న 42 సీసీటీవీలు 10 సోలార్ కెమెరా లను నిర్మల్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిది లొ గల కంట్రోల్ రూం లో అనుసంధానం చేసి గట్టి నిఘా ను ఎస్పి తనిఖీ చేసారు డోన్ వీడియో కెమెరా లతో భద్రత ను వీక్షించారు జిల్లా ఎస్పీ ఉదయం స్వయంగా అన్ని ఏర్పాట్లను పరిక్షిస్తున్నారు. ఉ దయం 9 గంటలకు రెడ్డి ఫంక్షన్ హాల్ లొ నిర్మల్ గణపతి నిమజ్జన బందోబస్తు కోసం వచ్చిన పోలీస్ సిబ్బంది కి ఎస్పి దిశానిర్దేశం చేశారు గణేష్ నిమజ్జన శోభయాత్ర సందర్భంగా ఉదయం 11.40 కి బుద్దవార్ పేట గణేష్ ఉత్సవ కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు ఎస్పి పట్టణ డిఎస్పీ గంగా రెడ్డి తో వినాయకుని వద్ద హారతి ఇచ్చి శోభయాత్రను ప్రారంభించటం జరిగింది.ఈ కార్యక్రమం లొ ఎమ్మెల్యే మహష్ స్వర్ రెడ్డి మున్సిపల్ చేర్మెన్ గండ్రత్ ఈశ్వర్ అంజకుమార్ రెడ్డి సత్యనారాయణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

# ఖానాపూర్ లో ఘనంగా గణేష్ నిమజ్జనం మధ్యాహ్నం వరకు కొనసాగిన శోభాయాత్ర

### ప్రారంభించిన సీఐ ఉత్సవ సమితి



ఖానాపూర్ సెప్టెంబర్ 18(తరణం బ్యూరో ) గత పది రోజులుగా అత్యంత వైభవంగా ప్రత్యేక పూజలు జరిపి నిర్మల్ జిల్లా ఖానాపూర్ లో మంగళవారం మధ్యాహ్నం స్థానిక సీఐ సైదారావు ఎస్సై లింబాద్రి మున్సిపల్ చైర్మన్ రాజురా సత్యం హిందూ ఉత్సవ కమిటి అధ్యక్షులు మంత్రరాజాం సురేష్ తొ పాటు పడాల ప్రభాకర్ పడాల రాజశేఖర్ శెట్టి శ్యామ్ రావు జోగు రాజేశ్వర్ తుమ్మనపల్లి లక్ష్మణ్ అల్లాడి వెంకటేశ్వర్లు మహాజన్ జితేందర్ ప్రారంభించారు మంగళవారం మధ్యాహ్నం నుండి బుధవారం మధ్యాహ్నం వరకు పట్టణంలోని ముఖ్య గణేష్ ల శోభాయాత్ర కొనసాగింది తెల్లవారే వరకు కొనసాగిన శోభాయాత్రను స్థానిక పోలీసులు శాంతి పద్ధతులకు భంగం కలగకుండా ఎప్పటికప్పుడు పరిస్థితుల్ని క్షమక్షించారు శ్రీరామ్నగర్ సాయి నగర్ అంబేద్కర్ నగర్ శివాజీ నగర్ శాంతినగర్ పద్మావతి నగర్ ఇంద్రనగర్ విద్యానగర్ గాంధీనగర్ సుభాష్ నగర్ చెందిన గణనాయకులకు నిర్వాహకులు అత్యంత అలంకరించి భక్తులను ఆకట్టుకున్నారు మహారాష్ట్ర ఇతర రాష్ట్రాల నుండి బాంగ్ర డోల్ సాంప్రదాయ బ్యాండ్ భాజాలతో పిల్లలు నృత్యాలు చేస్తూ పట్టణంలో ఆకర్షనీయంగా నిలిచారు పట్టణంలో జరిగే గణేష్ శోభాయాత్రకు పల్లె ప్రాంతాల నుండి ప్రజలు తరలివచ్చి విగ్నేశ్వరుని చూసి తరించారు ఇలాంటి ఆటంకాలు కలుగకుండా విద్యుత్ శాఖ మండల రెవెన్యూ శాఖ మున్సిపల్ శాఖ అధికారులు ఎప్పటికప్పుడు పరిస్థితులను చక్కదిద్దారు మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో విద్యుత్ శాఖ సహకారంతో వీధి పోల్లకు విద్యుత్తును గణేష్ మండలాలకు ఉపయోగకరంగా అలవర్చారు గోదావరి వద్ద వినాయక విగ్రహాల నిమజ్జనానికి క్రేన్లను ఏర్పాటు చేశారు మొత్తానికి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా శాంతియుతంగా విఘ్న నాయకుని శివపార్వతులైన అమ్మానాన్న క్షేత్రాలకు కైలాసం చేరుకోవడానికి గోదావరిలో నిమజ్జనం చేసి భక్తులు ముగ్ద లయ్యారు గణపతి బొప్పా మోరియా మళ్లీ ఏడు జల్దీ రా అంటూ గణేశుని పై భక్తిని చాటుకున్నారు

# వెనుకబడిన అన్ని కుల సంఘాల నాయకులు ఏకమై రాజ్యాధికారం సాధిద్దాం

## కస్తూరి గోపాలకృష్ణ పిలుపు పాల్గొన్న.

## .భేరి రామచందర్ యాదవ్




శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 18 (తరణం ప్రతినిధి):బీసీ సంఘాలు, సామాజిక న్యాయానికి అనుకూలంగా ఉన్న రాజకీయ పార్టీలు, అభిమానుల బీసీ భవన్ లో సమావేశం జరిగింది. కస్తూరి గోపాలకృష్ణ జై బిసి ఆర్గనైజర్ సెక్రెటరీ జనరల్ ఆర్కే సాయన్న ముదిరాజ్ పిలుపు మేరకు జరిగిన ఈ సమావేశంలో బీసీలకు అనుకూలంగా ఉన్న పార్టీలు, బీసీ సంఘాల నాయకులు అభిమానులు పాల్గొన్నారు. ముఖ్యంగా ఈ సమావేశంలో అడ్వకేట్ శేషగిరిరావు లాలూ నాయక్ నర్సింలు మురళీధర్ దేశ్ పాండే బిసి ఐక్యవేదిక అధ్యక్షులు బేరి రామ్ చందర్ యాదవ్ తో పాటు అనేకమంది నాయకులు సంఘాల అధ్యక్ష, కార్యదర్శులు, అభిమానులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గోపాలకృష్ణ మాట్లాడుతూ.. బీసీ లందరూ ఏకతాటి పైకి వచ్చి రాజ్యాధికారం, సామాజిక న్యాయం కోసం పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. ముఖ్యంగా బీసీ ఫెడరేషన్ అధ్యక్షులు ఆర్కే సాయన్న ముదిరాజ్ స్వాగతం పలుకుతూ బీసీల ఐక్యతే మనకు ముఖ్యం సామాజిక న్యాయం కోసం చైతన్యంతో పాటు ఐకమత్యం అవసరము మన చిన్న పార్టీ అయినా అన్ని పార్టీలు ఏకం కావాలి బీసీలందరూ ఒకరికొకరు సహకరించుకొని సంఘాల సమన్వయంతో ఐక్యతతో ఒకరికొకరు సపోర్ట్ చేసుకుంటూ రాజ్యాధికారం కోసం పోరాటం చేయాలని అన్నారు. బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ తమ సందేశంలో బీసీలందరూ ఏకమైతే మనకు రాజ్యాధికారం తప్పక సిద్ధిస్తుంది అని, చైతన్యము కావాలి బీసీలందరూ ఐకమత్యంతో ముందుకు వెళ్లాలని పిలుపునిచ్చారు.మన ఎన్ని మీటింగులు పెట్టుకున్న ఎన్నికల టైంలో వేరే పార్టీలో కీపరుగెత్తు తున్నారు మహాఘోరము. అలాగాక మనమే కూటమిగా ఏర్పడి మొత్తం మీద రాధిక రాజ్యాధికారం దిశగా పయనిస్తే మనకు మేలు జరుగుతుంది రాజ్యాధికారం సిద్ధిస్తుంది. సామాజిక న్యాయం కోసం పోరాటం ఎవరు చేసినా బీసీ ఐక్యవేదిక పూర్తి మద్దతు ఉంటుందని, అందరిని కలుపుకొని సాధికారిక సంస్థలను కోరుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బీసీలందరూ సామాజిక న్యాయం కోసం, రాజ్యాధికారం కోసం లోకల్ స్థానిక సంస్థల నుండి పార్లమెంట్ ఎన్నికల వరకు మనవాళ్లు పోరాటం చేసి పోటీ కూడా చేయాలని బీసీలకు పిలుపునిచ్చారుఈ సమావేశంలో అభిమాన పార్టీలు, బీసీ సంఘాల నాయకులు, భేరి రామచంద్ర యాదవ్, ఆర్కే సాయన్న ముదిరాజ్, శేరిలింగంపల్లి ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ యాదవ్, జిల్లా అధ్యక్షులు మధు యాదవ్, తదితరులు పాల్గొన్నారు. .

# సైబరాబాద్ కమిషనరేట్ లో ఘనంగా ప్రజాపాలన దినోత్సవం

## .సీపీ అవినాష్ మహంతి




శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 18 (తరణం ప్రతినిధి):సైబరాబాద్ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశం మేరకు శేరిలింగంపల్లి గచ్చిబౌలి డివిజన్ పరిధిలో నెలకొన్న సైబరాబాద్ కమిషనరేట్ కార్యాలయం ఆవరణలో సెప్టెంబర్ 17 ను పురస్క రించుకొని మంగళవారం ప్రజా పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా సైబరాబాద్ కమిషనర్ అవినాష్ మహంతి కార్యాలయంపై జాతీయ జెండాను ఎగురవేసి వందన సమర్పణ గావించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..భారతదేశానికి స్వాతంత్రం సిద్ధించినప్పటికీ నిజాం సంస్థానం దేశంలో విలీనం కాలేదని, హైదరాబా దు ను అప్పటికేంద్ర హెూం మంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ ప్రోత్బలంతో దేశంలో విలీనం చేయడం జరిగింద న్నారు. ఈ సందర్భంగా ఎన్నో దుస్సంఘటనలు, దారుణాలు చోటు చేసుకున్నప్పటికీ హైదరాబాద్ రాష్ట్రం దేశంలో విలీన మైన తర్వాత దినదిన ప్రవర్ధమానం చెంది నేడు ప్రపంచ నగరం వైపు అడుగులు వేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సైబరాబాద్ ట్రాఫిక్ విభాగం జాయింట్ సిపి జోయల్ డేవిస్, క్రైమ్స్ విభాగం డిసిపి కె.నరసింహా, స్పెషల్ బ్రాంచ్ విభాగం డిసిపి సాయి శ్రీ, మహిళా శిశు సంక్షేమ విభాగం డిసిపి సృజన కర్ణం, ఈవో డబ్ల్యూ విభాగం డిసిపి కె. ప్రసాద్, సైబర్ క్రైమ్స్ విభాగం డిసిపి బాలాదేవి, మాదాపూర్ డిసిపి డాక్టర్ జి.వినీత్ కుమా ర్, మేడ్చల్ డిసిపి కోటి రెడ్డి, బాలానగర్ డిసిపి కె. సురేష్ కుమార్, శంషాబాద్ డిసిపి బి. రాజేష్, రాజేంద్ర నగర్ డిసిపి సిహెచ్ శ్రీనివాస్, ఇతర పోలీసు ఉన్నతాధికారులు, ఏసిపి లు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రపంచ వెదురు బొంగుల దింత్సవ వేడుకలు



ఖానాపూర్ సెప్టెంబర్ 18(తరణం బ్యూరో) నిర్మల్ జిల్లా ఖానాపూర్ పట్టణంలోని మేదర మహేంద్ర సంఘం ఆధ్వర్యంలో ప్రపంచ వెదురు బొంగు దినోత్సవం బుధవారం ఘనంగా జరిగిందినూతనంగా ఏర్పడిన కార్యవర్గం అధ్యక్షులు మదిరే,రాము ఆధ్వర్యంలో, పట్టణంలోని మహేంద్ర సంఘం0 లోప్రపంచ వెదురు బొంగుల దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ చైర్మన్ బాణావత్ గోవింద్ హాజరైనారు వెదురుపై ఉన్న ఆంక్షలు వల్ల మేదరులు ఇబ్బందులకు గురవుతున్నారని వెదురు పరిశ్రమని అభివృద్ధి చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం మేధర ఫెడరేషన్ ద్వారా నిధులు అందించి ఆదుకోవాలని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మాబొజ్జు పటేల్, ఆదివాసి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు తేజవత్ బేల్య నాయక్ వార్ల సహకారంతో సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి,మేదరులకు న్యాయం చేకూరుస్తామని అన్నారు రాష్ట్ర ప్రభుత్వం కులవృత్తులకు బడ్జెట్ కేటాయించడం వల్ల లబ్ధి పొందే విధంగా న్యాయం చూపిస్తామని అన్నారు గడ్డి జాతికి చెందిన వెదురు బొంబులను తెచ్చి వివిధ రకాలైన బుట్టా చాట ఆట బొమ్మలు పనిముట్లు గంపలు ఎన్నో రకాల వస్తువులను తయారుచేసి, ఎక్కువగా రైతులకు ఉపయోగపడే వస్తువులనే తయారు చేస్తున్నమేధారులను, గుర్తించాలని ప్రభుత్వాన్ని కోరారు ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు ఎనగందుల, బుచ్చన్న అధ్యక్షులు, మదిరె రాము, ప్రచార కార్యదర్శి కనకేరపు రాజేందర్ హరీష్ గైని నవీన్ కుమార్ భవాని ప్రసాద్ మాజీవార్డ్ మెంబర్ పెద్దలు, మదిరే, శ్రీనివాస్ పాత్రి కేయులు తదితరులు పాల్గొన్నారు

# గ్రామ పంచాయతీ ఎన్నికలు పగటిబందిగా చర్యలు చేపట్టాలి

## జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్





నిర్మల్ సెప్టెంబర్ 18(తరణం బ్యూరో ) గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణకు పగడ్బందీ చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణపై రాజకీయ పార్టీల ప్రతినిధులు, పంచాయతీ అధికారులతో ఆమె సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, పంచాయతీ ఎన్నికల నిర్వహణకు రాజకీయ పార్టీల ప్రతినిధులు పూర్తి సహాయ సహకారాలు అందించాలని కోరారు. జిల్లాలో 400 గ్రామపంచాయతీలు, 3368 వార్డులు ఉన్నాయని తెలిపారు. ఫిబ్రవరి 08, 2024 ఓటరు జాబితా ప్రకారం జిల్లాలో 4లక్షల 40 వేల 997 మంది ఓటర్లుగా ఉన్నారని, అందులో మహిళ ఓటర్లు 2 లక్షల 30 వేల 836, కాగా పురుష ఓటర్లు 2 లక్షల 10 వేల 146 మంది

ఉన్నారని వివరించారు. 650 కంటే ఎక్కువ ఓటర్లు ఉంటే అదనపు పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకోవాలని, మరణించిన, చిరునామా మారిన, ఒకటి కంటే ఎక్కువ ప్రదేశాలలో ఓటు హక్కు కలిగి ఉన్న ఫామ్-6, 8 ద్వారా సరి చేసుకోవాలని సూచించారు. ఓటరు జాబితా పై అభ్యంతరాల ఉంటే ఈనెల 21 వరకు సంబంధిత ఎంపీడీవో కార్యాలయాలలో లిఖితపూర్వకంగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అభ్యంతరాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. మండల స్థాయిలో ఎంపీడీవోలు రాజకీయ పార్టీల సమావేశాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. తుది ఓటరు జాబితా ఈ నెల 26న ప్రచురించడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, డిఆర్ఓ భుజంగరావు, జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్, బిజెపి నాయకులు కె. అంజు కుమార్ రెడ్డి, కొరిపెల్లి శ్రావణ్ రెడ్డి, టీడీపీ నాయకులు రమేష్, ఆమ్ ఆద్మీ పార్టీ నాయకులు హైదర్, బీఎస్పీ నాయకులు జగన్, ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ నాయకులు పరికిపండ్ల స్వదేశ్, తదితరులు పాల్గొన్నారు.

# అట్టహాసంగా .విజయ జ్యోతి ప్రమాణ స్వీకారం

## బిబి జిల్లాలోని కాంగ్రెస్ నాయకులను ,కార్యకర్తలను ఏకతాటిపై నడిపించేందుకు ప్రయత్నం, బిబికాంగ్రెస్ పార్టీని పూర్వ వైభవానికి తెస్తా, బిబిముఖ్యఅతిథిగా రాష్ట్ర కాంగ్రెస్ ముఖ్య అధికార ప్రతినిధి నర్రెడ్డి తులసి రెడ్డి,




కడప సెప్టెంబర్ 18 (తరణం విలేఖరి)కడప జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలిగా విజయ జ్యోతి ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బాణాసంచా పేల్చి అట్టహాసంగా కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య అధికార ప్రతినిధి తులసి రెడ్డి పాల్గొని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలిగా సమర్ధురాలైన %విజయ జ్యోతి కి అవకాశం కల్పించడం శుభ పరిణామం అన్నారు. తులసి రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో కాంగ్రెస్ పార్టీని, కార్యకర్తలను తనదైన శైలిలో కలుపుకుపోతుందని ఆమెను అభినందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నాకు ఈ పదవి రావడానికి కారణమైన కాంగ్రెస్ పీసీసీ అధ్యక్షురాలు షర్మిల, కాంగ్రెస్ పార్టీ ముఖ్య అధికారప్రతినిధి నర్రెడ్డి తులసి రెడ్డి కి కృతజ్ఞతలు తెలపడం జరిగింది. జిల్లాలోని కాంగ్రెస్ నాయకులను ,కార్యకర్తలను ఏకతాటిపై తీసుకొని వచ్చి వారికి ఎల్లవేళలా అందుబాటులో ఉండి వారి ఎదుగుదలకు కృషి చేస్తానని ఆమె తెలిపారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు వైయస్ షర్మిల ఆధ్వర్యంలో చేపట్టబోయే కార్యక్రమాలను జిల్లా స్థాయిలో ప్రజల ముందుకు తీసుకెళ్తానని ఆమె అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా మాజీ కాంగ్రెస్ అధ్యక్షుడు గుండ్లకుంట శ్రీరాములు.,అఫ్జల్ ఖాన్ .సలావుద్దీన్, శ్యామలాదేవి మరియు పార్టీ ఇంచార్జులు, మండల జిల్లా నాయకులు ,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వీధి కుక్కల స్వైర విహారం

## చిన్నారుపై కుక్కల దాడులు గాయపడ్డ బాలుడికి ఆర్థిక సహాయాన్ని ప్రకటించిన ఎమ్మెల్యే



కమలాపురం సెప్టెంబర్ 18(తరణం విలేకరి) కమలాపురం పట్టణంలో వీధి కుక్కలు స్వైర విహారం చేస్తున్నాయి చిన్నపిల్లలు బయట తిరిగితే చాలు లక్ష్యంగా చేసుకొని వారిపై దాడికి తెగబడుతున్నాయి గత వారం రోజులుగా పట్టణంలోని పలు వీధులలో చిన్నారులపై కుక్కలు దాడులకు తెగబడుతున్నాయి పట్టణంలోని అందులో కాలనీలో సోమవారం బాలికపై దాడి చేశాయి. దీంతో బాలికను హుటాహుటిన హాస్పిటల్ కు తరలించారు.ఆ బాలికకు కుట్లు వేసి వైద్య చికిత్సను అందిస్తున్నారు. పట్టణంలోని నాయి బ్రాహ్మణ విధిలో కూడా ఇదే తరహా దాడి బాలుడు పై జరిగింది. తరుణ్ అనే బాలుడు పై వీధి కుక్క దాడి చేసింది. దీంతో బాలుడుకి కడుపు,చేతిపై తీవ్రంగా గాయాలయ్యాయి. కమలాపురం ప్రభుత్వ హాస్పిటల్ నందు చికిత్స అందించిన అనంతరం మెరుగైన చికిత్స నిమిత్తం బాలుని రిమ్స్ , చిన్నపిల్లల వైద్య విభాగానికి తరలించనున్నట్లు వైద్యులు తెలిపారుఎమ్మెల్యే ఆర్థిక సహాయం :నాయి బ్రాహ్మణ విధిలో కుక్కల దాడిలో గాయపడిన బాలుడికి కమలాపురం శాసనసభ్యులు పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి ఆర్థిక సహాయాన్ని ప్రకటించారు. కుక్కల దాడిలో గాయపడిన విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే వెంటనే స్పందించి పదివేల ఆర్థిక సహాయాన్ని ప్రకటించారు మెరుగైన చికిత్సలు అందించాలని వైద్యులను ఆదేశించారు.కుక్కల నియంత్రణకు కూడా తగు చర్యలు తీసుకోవాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు.

# గ్రామాల పరిశుభ్రతే ప్రధాన ధ్యేయం

## - ఎంపీటీసీ సుంకేసుల భాష




ఒంటిమిట్ట సెప్టెంబర్ 18 తరణం విలేఖరి ఒంటిమిట్ట మండల పరిధిలోని మండపం పల్లి గ్రామంలో బుధవారం స్వచ్చతాహి సేవ కార్యక్రమాన్ని ఎంపీటీసీ సుంకేసుల భాష ఆధ్వర్యంలో గ్రామంలోని అధికారులు నిర్వహించారు. మంటపంపల్లి పాఠశాల విద్యార్థుల చేత పురవీధులలో ర్యాలీ నిర్వహించారు. వారు మాట్లాడుతూ స్వచ్ఛతాహి సేవా కార్యక్రమాలు అక్టోబర్ 2వ తేదీ వరకు కొనసాగుతాయన్నారు. గ్రామాలు పచ్చదనంగా, పరిశుభ్రంగా ఉండాలన్నదే ప్రధాన ఉద్దేశం అన్నారు. కాబట్టి ప్రతి ఒక్కరు స్వచ్ఛతాహి సేవా కార్యక్రమంలో పాల్గొనాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో మండపంపల్లి సచివాలయ సిబ్బంది, మండపం పల్లి పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, వైద్య సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

# మానవతా సేవా సంస్థ ఆధ్వర్యంలో ప్రేమాలయం వృద్ధాశ్రమం లో అన్న దానం





లక్కిరెడ్డిపల్లె సెప్టెంబర్ 18 తరణం విలేఖరిఈ రోజు మధ్యాహ్నం రామాపురం బండపల్లి ప్రేమాలయం ఆశ్రమం లో లక్కిరెడ్డిపల్లి మానవతా సేవా సంస్థ ఆధ్వర్యంలో మానవతా కుటుంబ సభ్యులు మానవతా డైరెక్టర్ వి వి రమణారావు, లక్ష్మీదేవి దంపతులు ఆర్థిక సహాయం తో వారి తల్లి దండ్రుల జ్ఞాపకర్థం అందరికి మధ్యాహ్నం భోజనం ఏర్పాటు చేసారు. ఈకార్యక్రమంలో మానవతా చైర్మన్ ఏ యస్ బాలసుబ్రమణ్య, కేంద్ర కమిటీ సభ్యులు వై. ప్రసాద్ యాదవ్, జిల్లా సభ్యులు ఏ శివయ్య, అధ్యక్షులు డాక్టర్ యస్ యమ్ డి షఫి నాయక్, కార్యదర్శి ఏ రామచంద్ర,, యన్ జయరామయ్య,మానవతా కుటుంబ సభ్యులు ఆశ్రమం మేనేజర్ సుబ్బయ్య, దేవానందరెడ్డి, నారాయణ్ణమ్మా పాలొగొన్నారు..

# బాలికల జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ 5కే రన్.

## స్వచ్ఛ భారత్ పై అవగాహన.






మదనపల్లి సెప్టెంబర్ 18, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :అన్నమయ్య జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మదనపల్లి ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల మరియు మదనపల్లి మున్సిపాలిటీ ల సంయుక్త ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం నుండి బెంగళూరు రోడ్డులో అమూల్ పాల డైరీ వరకు 5కే రన్ ను కళాశాల ఎన్ఎస్ఎస్ ఆఫీసర్ సేగు రెడ్డపరెడ్డి ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ నిర్వహించడం జరిగింది. బుధవారం జరిగిన కార్యక్రమం లో కళాశాల ప్రిన్సిపాల్ గోపతి బాలకృష్ణమూర్తి ప్రసంగిస్తూ ప్రతి ఒక్కరూ స్వచ్ఛత, పరిసరాల పరిశుభ్రత పైన అవగాహన కలిగి ఉండాలన్నారు. స్వచ్ఛ భారత్ కార్యక్రమం ప్రాధాన్యతల ను వివరించారు. మదనపల్లి మున్సిపల్ కమిషనర్ ప్రమీల మాట్లాడుతూ ప్రతి విద్యార్థిని, వాలంటీర్ స్వచ్ఛ భారత్ కార్యక్రమం పై అవగాహన కలిగి వుంటూ, ప్రజలను చైతన్య పర్చి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకొనేలా అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ పాల్గొన్నారు.

# విశ్వసనీయత, విలువలు, సిద్ధాంతాలతో కూడిన పార్టీ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ

**పార్టీకి కష్టనష్టాలలో తోడుగా,అండగా నిలుస్తున్న,**
**ప్రతి ఒక్కరినీ గుండెల్లో పెట్టుకుంటాం...**
**సమష్టి కృషితో పార్టీని బలోపేతం చేసుకుందాం..**
**తెలుగుదేశం ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడదాం...**
**2029లో జగన్ ను మరోమారు సీఎం**
**ను చేసుకునేందుకు కృషి చేద్దాం...**
**రాయచోటిలో వై సీ పి జిల్లా**
**కార్యాలయం ప్రారంభం**
**హాజరైన వైఎస్ఆర్ సిపి అతిరథమహారధులు...**




అన్నమయ్య సెప్టెంబర్ 18 (తరణం బ్యూరో)విశ్వసనీయత, విలువలు, సిద్ధాంతాలతో ప్రజా క్షేత్రంలో పురుడుపోసుకున్న పార్టీ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీఅని వైఎస్ఆర్ సిపి నేతలు పేర్కొన్నారు.బుధవారం రాయచోటి పట్టణం బోస్ నగర్ నందు నూతనంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయ ప్రారంబోత్సవంలో ఎంపీమిథున్ రెడ్డి, వైఎస్ఆర్ సిపి అన్నమయ్య జిల్లాఅధ్యక్షుడు ఆకేపాటి అమరనాథ రెడ్డి,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి, తంబల్లపల్లె ఎంఎల్ఏ ద్వారక నాథ రెడ్డి, మాజీ ఎంఎల్ఏ చింతల రామచంద్రారెడ్డి, కొరముట్ల శ్రీనివాసులు, అధికార ప్రతినిధి రమేష్ కుమార్ రెడ్డి, మదనపల్లె ఇంచార్జి నిస్సార్ అహమ్మద్ తదితర నేతలు పాల్గొన్నారు.కార్యకర్తలకు ఎల్లవేళలా తోడుగా ఉంటాం:ఎంపీ మిథున్ రెడ్డి వైఎస్ఆర్ సిపి కార్యకర్తలకు, నాయకులకు ఎల్లవేళలా తోడుగా ఉంటామని ఎంపీ మిథున్ రెడ్డి అన్నారు.ఎన్నికల అనంతరం తొలిసారిగా రాయచోటిలో సమావేశాన్నినిర్వహిస్తున్నామని, స్వచ్చందంగా పెద్దఎత్తున పార్టీ కార్యకర్తలు, నాయకులు తరలిరావడం హర్షదాయకమన్నారు.పార్టీని కొంతమంది స్వార్థపరులు వదలడం మంచిపరిణామమన్నారు.జిల్లా లోని వైఎస్ఆర్ సిపి నాయకులందరమూ సమిష్టిగా కలసి కార్యకర్తల,నాయకుల కష్ట నష్టాలలో తోడుగా నిలుస్తామన్నారు.సమిష్టిగా కార్యకర్తల కష్టాలలో పాలు పంచుకుంటాం: వైఎస్ఆర్ సిపి నూతన జిల్లా అధ్యక్షుడు ఆకేపాటి అమరనాథ రెడ్డి జిల్లాలోని వైఎస్ఆర్ సిపి ప్రజా ప్రతినిధులు, నాయకులు సమిష్టిగా కార్యకర్తల కష్టాలలో పాలుపంచుకుంటామనివైఎస్ఆర్ సిపి నూతన జిల్లా అధ్యక్షుడు ఆకేపాటి అమరనాథ రెడ్డి అన్నారు. పేదల సంక్షేమం కోసం జగన్ ప్రభుత్వం కృషి చేసిందన్నారు. చంద్రబాబు ఇచ్చిన హామీలను అమలు చేయక ప్రజలను మోసగించారని,అదే జగన్ ప్రభుత్వం ఉంటే ఇప్పటికే ఎన్నో పథకాలు అందేవని ఏ ప్రాంతానికి వెళ్లినా ప్రజలు చెపుతున్నారన్నారు.ప్రజలే ఊపిరి...ప్రాణం ఉన్నంత వరకూ ప్రజా సేవ చేస్తూనే ఉంటా...ప్రతిపక్షం పాత్రను పటిష్టంగా పోషించి ప్రజల పక్షాన నిలుస్తాం...వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డిప్రజలే ఊపిరిగా, ప్రాణం ఉన్నంత వరకూ ప్రజా సేవ చేస్తూనే ఉంటానని వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి అన్నారు.తనను నాలుగు సార్లు నియోజక వర్గ ప్రజలు ఎంఎల్ఏగా గెలిపించారని, వివిధ కారణాలతో ప్రస్తుతం ఓటమి చెందినా ప్రాణం ఉన్నంత వరకూ ప్రజా సేవ చేస్తూనే వుంటానన్నారు. నియోజక వర్గ అభివృద్ధికి కానీ, ప్రశాంతతకు ఎల్లవేళలా తాను సహకరిస్తామన్నారు. ప్రతిపక్ష పాత్రను పటిష్టంగా పోషిస్తామన్నారు.తెలుగు దేశం ప్రభుత్వం చేస్తున్న తప్పులను ఎప్పటికప్పుడు ప్రశ్నిస్తూనే ఉంటామన్నారు. ఇచ్చిన హామీల అమలుకు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూనే ఉంటామన్నారు. అమ్మఒడి, రైతు భరోసా,అక్కచెల్లమ్మలకు రూ 15 వేల నిధులు తదితర హామీలను ప్రభుత్వం తక్షణమే అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.ఫ్రీ హోల్డ్ భూములపై పూర్తిగా అవగాహన లేకుండా అధికార పార్టీ నేతలు మాట్లాడుచున్నారన్నారు.జగన్ ప్రభుత్వంలో పెట్టిన ల్యాండ్ టైటిల్ యాక్ట్ ను ఈ ప్రభుత్వం పేరు మార్చి అమలు చేస్తోందన్నారు.సుదీర్ఘ రాజకీయ అనుభవం, పార్టీని అన్ని రంగాలలో పార్టీ జిల్లా అధ్యక్షుడు ఆకేపాటి అమర నాథ రెడ్డి బలోపేతం చేస్తున్నారన్నారు. వైఎస్ఆర్ సిపి అధినేత జగన్ మోహన్ రెడ్డి తన పాలనలో రూ 2.50 లక్షల కోట్ల నిధులును డి బి టి ద్వారా అందించారన్నారు.ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలును అందించి, ప్రతి ఊరినీ అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. చంద్రబాబు ఎన్నికల సమయంలో సూపర్ 6 పథకాలు అమలు చేస్తామని చెప్పి ఇప్పుడు చెప్పినవాటిని అమలు చేయక ప్రజలను మోసగిస్తున్నారన్నారు.ప్రభుత్వ ఉద్యోగులకు ఇచ్చిన హామీలను అమలు చేయలేదన్నారు.చంద్రబాబు ప్రభుత్వం వందరోజుల పాలన మోసపూరితంగా సాగిందన్నారు.చంద్రబాబు పాలన అంతా ప్రచారానికే పరిమితం అయిందన్నారు. కరవు పరిస్థితులు దాపురించినా రైతులను పట్టించుకున్న పాపాన పోలేదన్నారు.చెప్పిన హామీ మేరకు రైతు భరోసా నిధులను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఇంగ్లీష్ మీడియం రద్దుపై టి డి పి ప్రభుత్వం పునరాలోచన చేయాలన్నారు.మాజీ ఎంఎల్ఏ రమేష్ కుమార్ రెడ్డికి అభినందనలు,కృతజ్ఞతలు తెలిపిన శ్రీకాంత్ రెడ్డి జిల్లా పార్టీ కార్యాలయానికి భవనాన్ని ఇచ్చినమాజీ ఎంఎల్ఏ రమేష్ కుమార్ రెడ్డికి శ్రీకాంత్ రెడ్డి అభినందనలు, కృతజ్ఞతలు తెలిపారు. దివంగత మంత్రివర్యులు రెడ్డెప్పగారి రాజగోపాల్ రెడ్డి వర్ధంతి సందర్భంగా వారి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని సమావేశంలో ఆకాంక్షించారు.చంద్రబాబు అపద్దాల పుట్ట:రమేష్ కుమార్ రెడ్డి ఖజానా ఖాళీ గా ఉంది..భయమేస్తోందని ఇప్పుడు ముఖ్యమంత్రి చంద్రబాబు అంటుండడంపై ఆయన దుయ్యబట్టారు. హామీలు ఇచ్చేటప్పుడు చంద్రబాబుకు తెలీదా అని ప్రశ్నించారు.25 ఏళ్ళు సుదీర్ఘంగా చంద్రబాబుతో తన ప్రయాణం సాగిందని, చంద్రబాబు అపద్దాల పుట్ట అని ఆయన ధ్వజమెత్తారు. చంద్రబాబు సూపర్ 6 అని చెప్పి ప్రజలకు గుండు సున్నా ఇచ్చారన్నారు. అమరావతి రాజధానిని ప్రపంచ బ్యాంకు ఒద్దన్నా చంద్రబాబు వినడం లేదన్నారు.చంద్రబాబుకు ప్రచార యావ ఎక్కువ అని అన్నారు.చంద్రబాబు తన వంద రోజుల పాలనలో జనాదరణను కోల్పోయారు: చింతల రామచంద్రా రెడ్డి చంద్రబాబు తన వంద రోజుల పాలనలో జనాదరణను కోల్పోయారని పీలేరు మాజీ ఎంఎల్ఏ చింతల రామచంద్రా రెడ్డి అన్నారు.చంద్రబాబు గ్రాఫ్ పూర్తిగా పడిపోయిందన్నారు. రేపు భవిష్యత్ వైఎస్ఆర్ సిపి దేనన్నారు.పార్టీ క్యాడర్ కు పెద్దపీట వేయడం జరుగుతోందన్నారు.చంద్రబాబు పాలనలో వైఎస్ఆర్ సిపి సానుభూతి పరులపై అక్రమ కేసులు పెడుతున్నారన్నారు. టి డి పి ఆరాచకాలను ప్రజలు గమనిస్తున్నారు: తంబల్లపల్లె ఎంఎల్ఏ ద్వారకనాథ రెడ్డిటిడిపి ఆరాచకాలను ప్రజలు గమనిస్తున్నారని తంబల్లపల్లె ఎంఎల్ఏ ద్వారకనాథ రెడ్డి అన్నారు. మాజీ సీఎం జగన్ పై ఉన్న నమ్మకంతో పార్టీ క్యాడర్ అంతా జగన్ కు తోడుగా నిలుస్తున్నారన్నారు. తెలుగుదేశం పెడుతున్న అక్రమ కేసులకు భయపడే ప్రసక్తే లేదన్నారు.ప్రభుత్వం నడుపుచున్నారా? ప్రయివేట్ ట్రస్ట్ నడుపుచున్నారా? మాజీ ఎంఎల్ఏ కొరముట్ల శ్రీనివాసులు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రభుత్వం నడుపుచున్నారా? లేక ప్రయివేట్ ట్రస్ట్ నడుపుచున్నారా? అని కోడూరు మాజీ ఎంఎల్ఏ కొరముట్ల శ్రీనివాసులు ప్రశ్నించారు. చంద్రబాబు అన్ని పనులకు విరాళాలు సేకరిస్తున్నారన్నారు.వైఎస్ఆర్ సిపి శ్రేణులపై టి డి పి అరాచకాలు ఎక్కువ య్యాయని, ఓపికగా భరిస్తున్నామన్నారు.జగన్ మళ్లీ అధికారంలోకి వస్తే గుడ్ బుక్ పెడతాం: మదనపల్లె ఇంచార్జి నిస్సార్ అహమ్మద్ జగన్ మళ్లీ అధికారంలోకి వస్తే గుడ్ బుక్ పెడతామని మదనపల్లె ఇంచార్జి నిస్సార్ అహమ్మద్ తెలిపారు.రానున్న రోజుల్లో కార్యకర్తలు, నాయకులును పార్టీ ప్రాణంగా చూసుకుంటుందన్నారు.

# పెరియార్ సిద్ధాంతం అమలు చేస్తేనే రాష్ట్రంలో బీసీ కులాలకు రాజ్యాధికారం, మనుగడ.

## రిటైర్డ్ డీజీపీ మరియు బీఎస్పీ ఏపీ కోఆర్డినేటర్ డా పూర్ణచంద్రరావు.

మదనపల్లి సెప్టెంబర్ 17, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :పెరియార్ ఐడియాలజీ అంటూ నలభై యేండ్ల క్రితం పుట్టుకొచ్చిన తెలుగు దేశం పార్టీ, బీసీలకు ఎటువంటి న్యాయం చేయకుండా, కేవలం ఒక కుల పార్టీగా నిలిచిపోయిందని, బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర కోఆర్డినేటర్ డా. పూర్ణచంద్ర రావు అభిప్రాయ పడ్డారు. మహనీయులు పెరియార్ జయంతిని పురస్క రించుకుని మంగళవారం, మదనపల్లిలో బీఎస్పీ నిర్వహించిన బీసీ అసెంబ్లీలో మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చిననాటి నుండి ఇప్పటివరకు 2902 మంది ఎమ్మెల్యేలు అయ్యారు. ఇప్పటి ఆంధ్ర ప్రదేశ్ ప్రాంతంలో కానీ వీరందరిలో ఎక్కువ శాతం ఉన్నది, అటు రెడ్లు, ఇటు కమ్మవాళ్ళు. జనాభా దామాషాప్రకారం 50 శాతం పైగా ఉన్న బీసీ కులాలకు ఈ పార్టీలు ఎన్ని టిక్కెట్లు ఇచ్చారో వేళ్ళ మీద లెక్కించచ్చు నన్నారు. ముందు ఏక కుల పాలన, తరువాత ద్వికుల పాలనలో రాష్ట్రం మగ్గిపోతోంది. దీనికి విరుగుడు కులగణన ఒక్కటే. మొన్నటిమొన్న చంద్రబాబు బీసీ డిక్లరేషన్ అంటూ, చట్టసభల్లో బీసీలకు 33 శాతం అంటూ, స్థానిక సంస్థల్లో 34 శాతం అంటూ శుష్క వాగ్దానాలు చేసారు. వీటి అమలు సాధ్యం కులగణనతోనే. ఏ కులంవారికి ఎన్ని సీట్లు ఇవ్వాలో తేలాలంటే కులగణనతోనే కుదురుతుంది. ఇన్ని రంగాల మీద శ్వేతా పత్రాలు ఇస్తున్న చంద్రబాబు, మరి మొన్న జగన్ చేయించిన క్యాస్ట్ సెన్సస్ బయటపెట్టి, మరింత



పటిష్టంగా కులగణనను ఉపక్రమించచ్చు కదా.? నేటి పెరియార్ జయంతి నాడు, ఆ మహానుభావుని స్ఫూర్తితో తమిళనాడు రాజకీయాల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ కులాలందరూ రాజకీయ ప్రాధాన్యత, స్వేచ్ఛ అనుభవిస్తున్నారు. మరి మన రాష్ట్రంలో ఇది సాకారం కావాలంటే, వెంటనే కులగణన చేపట్టాలి, బీసీ చట్టాలు అమలు చెయ్యాలి. లేకపోతే ఈ రెండు పార్టీలకు మనం ఓటు వెయ్యకూడదు. రెండు మోసం చేసే పార్టీలే. రాయలసీమలో ఒక రాజంపేట పార్లమెంటు నియోజకవర్గం తీసుకోండి. స్వతంత్రం నుండి ఇప్పటి వరకు జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో 119 ఎమ్మెల్యేలు ఎన్నికకాగా అందులో 66 మంది రెడ్లే. కమ్మవాళ్ళు ఇందులో 6, బలిజలు 14, ముస్లింలు 6, అంబెడ్కర్ చలవ తో ఎస్సీలు 18 కాగా, బీసీలు కేవలం ఇద్దరు మాత్రమే, ఒకరు గాండ్ల, ఒకరు యాదవ కులం వారు ఉన్నరని వెల్లడించారు. రాయలసీమలో ఎస్టీల పరిస్థితి మరీ దారుణం. నెల్లూరు కలిపి గ్రేటర్ రాయలసీమలో ఒక సారి ఎస్టీ ఎమ్మెల్యే కాకపోవటం న్యాయమా.? ఇది దారుణం అన్నారు.అంతకు ముందు స్థానిక టమాటో మార్కెట్ వద్ద గల మహాత్మా జ్యోతిబా పూలే విగ్రహానికి బీఎస్పీ నేతలు నివాళు లర్పించారు. అటుతర్వాత పూలే విగ్రహం నుండి బీసీ అసెంబ్లీ వేదిక వరకు, బీఎస్పీ నేతలు తరలివెళ్లారు.

# మ్యాప్ రీడింగ్ పోటీలో యెన్సిసి క్యాడెట్ కె.రేవంత్ కుమార్ కి బంగారు పతకం.

మదనపల్లి సెప్టెంబర్ 18, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :మిట్స్ ఇంజనీరింగ్ కళాశాల నందు యెన్సిసి క్యాడెట్ కె.రేవంత్ కుమార్ మ్యాప్ రీడింగ్ పోటీలో బంగారు పతకం సాధించారని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి. యువరాజ్ తెలిపారు. బుధవారం న్యూఢిల్లీలో జరిగిన ఆల్ ఇండియా థాల్ సైనిక్ క్యాంప్ 2024 లో ప్రతిభ కనపరిచిన ఈ క్యాడెట్ కు ఈ ఘనత లభించిందని పేర్కొన్నారు. ఆంధ్ర ప్రదేశ్ మరియు తెలంగాణ ఉమ్మడి రాష్ట్రాల నుంచి 91 మంది క్యాడెట్లతో కూడిన డైరెక్టరేట్ పోటీ దారులు అద్భుతమైన ప్రదర్శన చేసారని, అందులో మిట్స్ యెన్సిసి కేడెట్ భాగస్వామి అవడం గర్వం గా ఉందని స్పష్టం చేశారు. వరుసగా 10 క్యాంపులు లో పాల్గొని ఈ ఘనత సాధించిన విద్యార్థిని మరియు తండ్రి కె.రవీంద్ర తల్లి




కె.కళావతి కి ఈ సందర్భాంగా అభినందనలు తెలియ జేసారు. కళాశాల కరెస్పాండంట్ డాక్టర్ యెన్. విజయ భాస్కర్ చౌదరి మెరిట్ యు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కీర్తి నాదెళ్ల, ప్రిన్సిపాల్ డాక్టర్ సి. యువరాజ్, యెన్.సి.సి లెఫ్ట్ నెంట్ డాక్టర్ నవీన్ కుమార్ లు యన్సిసి క్యాడెట్ కి అభినందనలు తెలియజేశారు.

# స్వచ్ఛ కడప సాధనే.. లక్ష్యంగా ముందుకు సాగాలి

### -కడప నగరపాలక సంస్థ కమిషనర్ వై.ఓ. నందన్

కడప, సెప్టెంబరు, 18 (తరణం బ్యూరో) : ఆరోగ్య ఆంధ్రప్రదేశ్, స్వచ్ఛ కడప సాధనే.. లక్ష్యంగా ముందుకు సాగాలని కడప నగర కమిషనర్ వై.ఓ. నందన్ నగర ప్రజలకు పిలుపునిచ్చారు. బుధవారం ఉదయం కడప నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో స్వచ్ఛతా హీ సేవా-2024 భాగంగా మహావీర్ సర్కిల్ నుండి ఆర్ట్స్ కళాశాల మైదానం వరకు నిర్వహించిన మారథాన్ ర్యాలీని కడప నగర కమిషనర్ ఓ.వై. నందన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భారత ప్రధానమంత్రి సూచనల మేరకు స్వచ్ఛతా హీ సేవా-2024 అనే కార్యక్రమాన్ని దేశ వ్యాప్తంగా ప్రారంభించడంతో పాటు మన రాష్ట్రం, జిల్లాలో కూడా 15 రోజుల (సెప్టెంబరు 17వ తేది నుంచి అక్టోబరు 2వ తేది) పాటు స్వచ్ఛ కడప క్లినింగ్ కార్యక్రమాలను నిర్వహించుకోవడం జరుగుతొందన్నారు. అందులో భాగంగా ప్రణాళిక ప్రకారం ప్రతిరోజూ.. ఒక్కో కార్యక్రమాన్ని రూపొందించి అమలు చేసి చివరి రోజు అక్టోబర్ 2న గాంధీజీ గారి 150వ జయంతి సందర్భంగా వారికి నివాళులు అర్పించి స్వచ్ఛతా ప్రతిజ్ఞ తీసుకోవడం జరుగుతుందన్నారు. పరిశుభ్రతతోనే సంపూర్ణ ఆరోగ్యం ఉంటుంది అని అన్నారు. ఈ కార్యక్రమం మూడు విభాగాలుగా విభజించి నిర్వహించడం జరుగుతుందని అందులో ముందుగా జన్ భగీదారీ ద్వారా ప్రజలు కూడా ఈ కార్యక్రమంలో పాలు పంచుకునేలా అవగాహన కల్పిస్తున్నామని.. ఇందులో ప్రజలు కూడా భాగస్వామ్యం కావాలన్నారు. రెండవది శుభ్రత మీద డ్రైవ్ జరుగుతుందని అందులో బహిరంగ ప్రదేశాలు, రోడ్స్, డ్రైన్స్, ప్రభుత్వ కార్యాలయాల శుభ్రం చేయడం జరుగుతుందని ఇందులో కూడా ప్రజలు భాగస్వామ్యం




కావాలన్నారు. మూడవ కార్యక్రమంలో సఫాయి కరంచారిలతో కలిసి వివిధ కార్యక్రమాల్లో పాలుపంచుకోవడం జరుగుతుందన్నారు. స్వచ్ఛ భారత్ లక్ష్యంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములై స్వచ్ఛ కడపగా నగరాన్ని తీర్చిదిద్దుదామని కమీషనర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో చివరగా ఆర్ట్స్ కళాశాల మైదానంలో మానవ హారంగా ఏర్పడి ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో కెఎంసి అదనపు కమిషనర్ రాకేష్, కెఎంసి ఎస్ఈ చెన్నకేశవ రెడ్డి, ఈఈలు ధనలక్ష్మి, నారాయణ స్వామి, మెప్మా సీఎంఎం హరిప్రసాద్, పురపాలక సంస్థ పారిశుద్ధ స్కబ్బందుకు కార్మికులు, సచివాలయ, నగరపాలక సంస్థ సిబ్బంది, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు

# పెరియార్ సిద్ధాంతం అమలు చేస్తేనే రాష్ట్రంలో బీసీ కులాలకు రాజ్యాధికారం, మనుగడ.

### రిటైర్డ్ డీజీపీ మరియు బీఎస్పీ ఏపీ కోఆర్డినేటర్ డా పూర్ణచంద్రరావు.

మదనపల్లి సెప్టెంబర్ 17, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) పెరియార్ ఐడియాలజీ అంటూ నలభై యేండ్ల క్రితం పుట్టుకొచ్చిన తెలుగు దేశం పార్టీ, బీసీలకు ఎటువంటి న్యాయం చేయకుండా, కేవలం ఒక కుల పార్టీగా నిలిచిపోయిందని, బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర కోఆర్డినేటర్ డా. పూర్ణచంద్ర రావు అభిప్రాయ పడ్డారు. మహనీయులు పెరియార్ జయంతిని పురస్క రించుకుని మంగళవారం, మదనపల్లిలో బీఎస్పీ నిర్వహించిన బీసీ అసెంబ్లీలో మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చిననాటి నుండి ఇప్పటివరకు 2902 మంది ఎమ్మెల్యేలు అయ్యారు. ఇప్పటి ఆంధ్ర ప్రదేశ్ ప్రాంతంలో కానీ వీరందరిలో ఎక్కువ శాతం ఉన్నది, అటు రెడ్లు, ఇటు కమ్మవాళ్ళు. జనాభా దామాషాప్రకారం 50 శాతం పైగా ఉన్న బీసీ కులాలకు ఈ పార్టీలు ఎన్ని టిక్కెట్లు ఇచ్చారో వేళ్ళ మీద లెక్కించచ్చు నన్నారు. ముందు ఏక కుల పాలన, తరువాత ద్వికుల పాలనలో రాష్ట్రం మగ్గిపోతోంది. దీనికి విరుగుడు కులగణన ఒక్కటే. మొన్నటిమొన్న చంద్రబాబు బీసీ డిక్లరేషన్ అంటూ, చట్టసభల్లో బీసీలకు 33 శాతం అంటూ, స్థానిక సంస్థల్లో 34 శాతం అంటూ శుష్క వాగ్దానాలు చేసారు. వీటి అమలు సాధ్యం కులగణనతోనే. ఏ కులంవారికి ఎన్ని సీట్లు ఇవ్వాలో తేలాలంటే కులగణనతోనే కుదురుతుంది. ఇన్ని రంగాల మీద శ్వేతా పత్రాలు ఇస్తున్న చంద్రబాబు, మరి మొన్న జగన్ చేయించిన క్యాస్ట్ సెన్సస్ బయటపెట్టి, మరింత పటిష్టంగా కులగణనను ఉపక్రమించచ్చు కదా.? నేటి పెరియార్ జయంతి నాడు, ఆ మహానుభావుని స్ఫూర్తితో తమిళనాడు రాజకీయాల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ కులాలందరూ రాజకీయ ప్రాధాన్యత, స్వేచ్ఛ అనుభవిస్తున్నారు. మరి మన రాష్ట్రంలో ఇది సాకారం కావాలంటే, వెంటనే కులగణన చేపట్టాలి, బీసీ చట్టాలు అమలు



చెయ్యాలి. లేకపోతే ఈ రెండు పార్టీలకు మనం ఓటు వెయ్యకూడదు. రెండు మోసం చేసే పార్టీలే. రాయలసీమలో ఒక రాజంపేట పార్లమెంటు నియోజకవర్గం తీసుకోండి. స్వతంత్రం నుండి ఇప్పటి వరకు జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో 119 ఎమ్మెల్యేలు ఎన్నికకాగా అందులో 66 మంది రెడ్లే. కమ్మవాళ్ళు ఇందులో 6, బలిజలు 14, ముస్లింలు 6, అంబెద్కర్ చలవ తో ఎస్సీలు 18 కాగా, బీసీలు కేవలం ఇద్దరు మాత్రమే, ఒకరు గాండ్ల, ఒకరు యాదవ కులం వారు ఉన్నరని వెల్లడించారు. రాయలసీమలో ఎస్టీల పరిస్థితి మరీ దారుణం. నెల్లూరు కలిపి గ్రేటర్ రాయలసీమలో ఒక సారి ఎస్టీ ఎమ్మెల్యే కాకపోవటం న్యాయమా.? ఇది దారుణం అన్నారు. అంతకు ముందు స్థానిక టమాటో మార్కెట్ వద్ద గల మహాత్మా జ్యోతిబా పూలే విగ్రహానికి బీఎస్పీ నేతలు నివాళు లర్పించారు. అటుతర్వాత పూలే విగ్రహం నుండి బీసీ అసెంబ్లీ వేదిక వరకు, బీఎస్పీ నేతలు తరలివెళ్లారు.

# కొత్త మాధవరం లో స్వచ్ఛతాహి సేవ




ఒంటిమిట్ట సెప్టెంబర్ 18 తరణం విలేఖరి ఆరోగ్య ఆంధ్రప్రదేశ్, స్వచ్ఛ సాధనే లక్ష్యంగా ముందుకు సాగాలని ఒంటిమిట్ట మండలం ఎంపీడీవో రెడ్డయ్య అన్నారు. ఒంటిమిట్ట మండల పరిధిలోని కొత్త మాధవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులతో బుధవారం కొత్త మాధవరం గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. వారు మాట్లాడుతూ స్వచ్ఛతాహి సేవా కార్యక్రమంలో భాగంగా మారథాన్ ర్యాలీ నిర్వహించడం జరిగిందన్నారు. భారత ప్రధానమంత్రి సూచనల మేరకు స్వచ్ఛతా హీ సేవా-2024 అనే కార్యక్రమాన్ని దేశ వ్యాప్తంగా ప్రారంభించడంతో పాటు మన రాష్ట్రం, జిల్లాలో కూడా 15 రోజుల (సెప్టెంబరు 17వ తేది నుంచి అక్టోబరు 2వ తేది) పాటు కార్యక్రమాలను నిర్వహించుకోవడం జరుగుతొందన్నారు. అందులో భాగంగా ప్రణాళిక ప్రకారం ప్రతిరోజూ.. ఒక్కో కార్యక్రమాన్ని రూపొందించి అమలు చేసి చివరి రోజు అక్టోబర్ 2న గాంధీజీ 150వ జయంతి సందర్భంగా వారికి నివాళులు అర్పించి స్వచ్ఛతా ప్రతిజ్ఞ తీసుకోవడం జరుగుతుందన్నారు. పరిశుభ్రతతోనే సంపూర్ణ ఆరోగ్యం ఉంటుంది అని అన్నారు. ఈ కార్యక్రమం మూడు విభాగాలుగా విభజించి నిర్వహించడం జరుగుతుందని అందులో ముందుగా జన్ భగీదారీ ద్వారా ప్రజలు కూడా ఈ కార్యక్రమంలో పాలు పంచుకునేలా అవగాహన కల్పిస్తున్నామని.. ఇందులో ప్రజలు కూడా భాగస్వామ్యం కావాలన్నారు. రెండవది శుభ్రత మీద డ్రైవ్ జరుగుతుందని అందులో బహిరంగ ప్రదేశాలు, రోడ్స్, డ్రైన్స్, ప్రభుత్వ కార్యాలయాల శుభ్రం చేయడం జరుగుతుందని ఇందులో కూడా ప్రజలు భాగస్వామ్యం కావాలన్నారు. మూడవ కార్యక్రమంలో సఫాయి కరంచారిలతో కలిసి వివిధ కార్యక్రమాల్లో పాలుపంచుకోవడం జరుగుతుందన్నారు. స్వచ్ఛ భారత్ లక్ష్యంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములై స్వచ్ఛ కడపగా నగరాన్ని తీర్చిదిద్దుదామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జి ప్రధాన ఉపాధ్యాయులు మల్లేశ్వరి, పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ పై అవగాహన సదస్సు

రాజంపేట. సెప్టెంబర్. 18 (తరణం ప్రతినిధి)అన్నమాచార్య యూనివర్సిటీ, రాజంపేట, సెప్టెంబర్ 18,19వ తేదిలలో ఐటీలో కృత్రిమ మేధస్సు, సాంకేతిక పరివర్తన అనే అంశంపై రెండురోజుల పాటు వర్క్ షాప్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వెన్సీ టెక్నాలజీస్ ప్రైవేటు లిమిటెడ్, తిరుపతి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ మరియు కార్పోరేట్ ట్రైనర్ జె. దుర్గ, కె. యశ్వంత్ లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. వారి అనుభవంతో ఆటోమేషన్, డేటా విశ్లేషణ, సైబర్ సెక్యూరిటీతోపాటు డీప్ లర్నింగ్, మిషన్ లర్నింగ్, జెనిటిక్ అల్గారిథమ్ లు, నేచ్యురల్ లాంగ్వేజి ప్రాసెసింగ్ వంటి రంగాలలో కృత్రిమ మేధస్సు (ఏఐ) ప్రాధాన్యతను విద్యార్థులకు వివరించారు. ఈ వర్క్ షాప్ లో విద్యార్థులు ఏఐ టూల్స్ మరియు సాంకేతికతపై ప్రాక్టికల్ శిక్షణ పొందారు. మొబైల్ అప్లికేషన్స్, ఆటోమేషన్ టూల్స్ మరియు ప్రిడిక్టీవ్ అనలటిక్స్ వంటి రంగాలలో ఏఐ ఆధారిట ప్రాజెక్టుల అభివృద్ధిపై ఆచరణాత్మక అనుభవాన్ని కల్గించారు. విద్యార్థులు కేవలం సాంకేతిక నైపుణ్యాలు మాత్రమే కాకుండా ఏఐ సాంకేతికతను వాసవ ప్రపంచ సమస్యలను




పరిష్కరించడంలో ఎలా ఉపయోగించుకోవాలో కూడా తెలుసుకున్నారు. తద్వారా భవిష్యత్తులో సాంకేతిక పరిణామాలకు తగిన పోటీ, ని ా వ ం ం ా ్ ృ ్ య ని ్ళ పెంపొందించుకున్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ఎంవి నారాయణ, వైస్ చైర్మన్ చొప్పా ఎల్లారెడ్డి, సిఎస్ఈ (ఏఐ) హెచ్ఓడి డాక్టర్ టి హరికృష్ణ, కో-ఆర్డినేటర్ డాక్టర్ ఎన్ పెంచలయ్య, స్వర్ణ సురేఖ, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పోలేరమ్మ అమ్మవారిని దర్శించుకున్న భక్తులు



నెల్లూరు సెప్టెంబర్ 18(తరణం బ్యూరో )రాపూరు మండలంలోని అక్కమాంబపురంలో కొలువై ఉన్న పోలేరమ్మ అమ్మవారికి స్దానికులు విశేష పూజలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమాల్లో భక్తులు పాల్గొని పోలేరమ్మ తల్లిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం తీర్ధ ప్రసాదాలు స్వీకరించారు.

# డ్రోన్ ఫ్లయర్స్ తో.. ఫాగింగ్ ఆయిల్ స్ప్రే




కడప, సెప్టెంబర్ 18 ( తరణం బ్యూరో) : స్వచ్ఛతా హీ సేవ -2024 కార్యక్రమంలో భాగంగా బుధవారం ఉదయం కడప నగరంలో దోమల వ్యాప్తిని అరికట్టే చర్యలకు నగరపాలక సంస్థ సిబ్బంది శ్రీకారం చుట్టారు. కడప నగర పరిధిలోని నాగరాజు పేటలో బుగ్గ వంక పరిసర ప్రాంతాల్లో ఆధునిక సంకేతికతతో డ్రోన్.ఫ్లయర్స్ సహాయంతో ఫాగింగ్ ఆయిల్ పిచికారీ తోపాటు.. ఆయిల్ బాల్స్ చల్లడం, మురికిని తొలగించడం వంటి కార్యక్రమాలను చేపట్టడం జరిగింది. మన పరిసరాలను, పర్యావరణాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాలనే... ప్రధాన మంత్రి పిలుపు మేరకు జిల్లా కలెక్టర్ ప్రోత్సాహంతో జిల్లా వ్యాప్తంగా పలు రకాలుగా స్వచ్ఛత హీ సేవా కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతోంది. ఈ నెల 17వ తేదీ నుండి.. అక్టోబర్ 2 వ తారీకు జరిగే ఈ కార్యక్రమాల్లో ప్రజలు, ప్రజాప్రతినిధులు, అధికారులు, ఉద్యోగులు, విద్యార్థులు ఎన్జీవోలు స్వచ్ఛందంగా బాగస్వామ్యం అవుతున్నారు. ఈ కార్యక్రమంలో కేఎంసి శానిటరీ ఇన్స్పెక్టర్లు భరత్, రవీంద్ర, శానిటరీ ఇంజనీరింగ్ అసిస్టెంట్స్, శానిటరీ వర్కర్లు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# "రెండవ పాన్ ఇండియా ప్రచారం 2024:" లో భాగంగా కారాగారం సందర్శన

### -జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ- కం-సీనియర్ సివిల్ జడ్జి ఎస్.బాబా ఫక్రుద్దీన్




కడప సెప్టెంబర్ 18 (తరణం విలేకరి) జాతీయ న్యాయ సేవాధికార సంస్థ న్యూఢిల్లీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ అమరావతి వారి ఆదేశానుసారంగా, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ కం జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి శ్రీదేవి సూచనల మేరకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ-కం-సీనియర్ సివిల్ జడ్జి ఎస్.బాబా ఫక్రుద్దీన్ కడప కేంద్ర కారాగారము, కడప మహిళ కారాగారము రాయచోటి సబ్ జైలు ను సందర్శించి రెండవ పాన్ ఇండియా ప్రచారం 2024 ను నిర్వహించామని అన్నారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ రెండవ పాన్ ఇండియా ప్రచారం 2024 లో భాగంగా జైళ్లలో ఉన్న బాల నేరస్తులను గుర్తించడం వారికి తగు న్యాయ సహాయం అందించడం ఈ ప్రచార ముఖ్య ఉద్దేశము అని అన్నారు. రెండవ పాన్ ఇండియా ప్రచారం -2024 కార్యక్రమం జిల్లా వ్యాప్తంగా కడప, ప్రొద్దుటూరు, రాయచోటి, రాజంపేట, జమ్మలమడుగు, బద్వేల్, పులివెందుల, కమలాపురం జైలుల నందు నిర్వహిస్తున్నాము అని అన్నారు. దీనికి సంబంధించిన వివరాలను బ్యానర్ల రూపంలో ఏపీఎస్ఆర్టీసీ బస్టాండ్ నందు, రైల్వే స్టేషన్ నందు, సబ్ డివిజనల్ పోలీస్ ఆఫీసు నందు, లీగల్ ఎయిడ్ క్లినిక్ల నందు, జైలుల నందు, బార్ అసోసియేషన్ హాల్ ల నందు, కోర్టుల నందు మొదలగు ప్రాంతాలలో ప్రదర్శించడం జరిగిందని అన్నారు. ప్యానల్ న్యాయవాదులు , పారా లీగల్ వాలంటరీలచే కరపత్రాలను పంచి పెట్టామని అన్నారు. లీగల్ సర్వీసెస్ హెల్ప్ లైన్ నెంబర్ 15100 పై ప్రచారం నిర్వహించడం జరిగిందని అన్నారు. ఏవైనా సమస్యలుంటే జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కడప వారిని , మండల న్యాయ సేవ సమితులను సంప్రదించవచ్చు అని అన్నారు. ఈ కార్యక్రమంలో కడప కేంద్ర కారాగారము డిప్యూటీ సూపరిండెంట్, కడప మహిళ కారాగారము సూపరిండెంట్ , రాయచోటి సబ్ జైలు సూపరిండెంట్, ప్యానల్ న్యాయవాదులు, పారా లీగల్ వాలంటరీలు, లీగల్ సర్వీసెస్ సిబ్బంది, ఖైదీలు పాల్గొన్నారు.

PRINTED AND PUBLISHED BY KANAGUDURU NAGINI, PRINTED AT MARUTHI WEB PRINTERS, DOOR NO. 37/1342-2-3, CHALAMAREDDY PALLI , THILAKNAGAR, RAMANJANEYAPURAM, POST,KADAPA, Y.S.R / KADAPA DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT EDITOR OFFICE 37/1342-2- 3 CHALAMAREDDY PALLI , THILAKNAGAR, RAMANJAYANEPURAM,POST,KADAPA, Y.S.R / KADAPA DISTRICT, ANDHRA PRADESH. EDITOR : N. ANJANEYA REDDY. RNI NO: APTEL/2016/69526, Cell : 7013748049 Email : tharanamkvsm@gmail.com.